ప్రజాశక్తి

మంగళవారం 27 మే 2025 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

హామీ లేని 'ఉపాధి'

- వంద రోజులు పనులు కల్పించడంలోనూ విఫలం
- లక్ష్యానికి దూరంగా ఉపాధి పనులు
- పుష్కలంగా పనులు...
- కల్పించలేని స్థితిలో అధికారులు
- కనీస వసతులూ కరువే

పని ప్రదేశాల్లో కనీస వసతులు, పనిముట్లు కల్పించాలని నిరసన తెలుపుతున్న ఉపాధి హామీ కార్మికులు (ఫైల్)

ప్రజాశక్తి-విజయవాడ

ఎన్‌టిఆర్ జిల్లాలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం నిర్దేశించిన లక్ష్యం నెరవేరడం లేదు. పెరుగుతున్న ధరలకనుగుణంగా కూలీలకు కనీస వేతనం పెంచే దగ్గర నుంచి పని దినాల పెంచడం, బకాయి వేతనాలు మంజూరు వంటి అంశాలు ఆచరణలో అమలు కావడం లేదు. కనీసంగా పని ప్రదేశాల్లో ప్రమాదాలకు గురైనా, అనుకోని రీతిలో మృతిచెందినా సంబంధిత కూలీల కుటుంబాలకు ఎటువంటి భద్రత లేకుండా పోతోంది. కూలీల భద్రతే తమ ధ్యేయమని ప్రభుత్వాలు చేస్తున్న ప్రచారాలు ఆచరణలో ప్రకటనలకే పరిమితం అవుతున్నాయి. దీంతో జిల్లాలోని కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చేయాల్సిన పనులు, పనులు కావాల్సిన కార్మికులు పుష్కలంగా ఉన్నా...ప్రభుత్వం, జిల్లా స్థాయి అధికారులు ఆ స్థాయిలో కల్పించ లేకపోతున్నారు. దీంతో గ్రామీణ ఉపాది హామీ చట్టం అమలు పూర్తి స్థాయిలో అమలు కావడం లేదు. దీని వలన కూలీలకు పనులు అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎన్‌టిఆర్ జిల్లాలోని ఆయా మండలాల పరిధిలో గ్రామీణ స్థాయిలో రోజువారీ కూలి పనులు కావాల్సిన వారు సుమారు మూడు లక్షలకు పైగా కూలీలు ఉన్నారు. అయితే వీరందరికీ పనులు కల్పించడం ఏమో కానీ... ప్రభుత్వం గుర్తించి, జాబ్ కార్డులిచ్చిన కూలీలకు కూడా నిర్దేశించిన వంద రోజులు పాటు పూర్తి స్థాయిలో పనులు కల్పించడంలో విఫలమవుతున్నారు. ఇప్పటి వరకు పరిశీలిస్తే గడుస్తున్న ఈ ఏడాదిలో నలుగురు కూలీలున్న కుటుంబంలో వంద రోజుల పని కల్పన అనేది ఎండమావిగానే ఉందని కూలీలు, వ్యవసాయ కార్మిక సంఘం లాంటివి వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ కూలీలు, వ్యవసాయ కార్మిక సంఘాలు, ఇతర సంఘాలు చేసిన ఆందోళనల ఫలితంగా ఏడాదికి 200 రోజుల పాటు పని కల్పిస్తామని ఇచ్చిన హామీ... హామీగానే మిగిలిపోయింది. చివరకు 150 రోజులని.. ప్రస్తుతం 100 రోజల పాటు పని కల్పిస్తామంటూనే పూర్తి స్థాయిలో కూలీలకు పనులు కల్పించలేని స్థితికి ప్రభుత్వాలు నెట్టబడుతున్నాయి. ఈ ఏడాది జిల్లాలో 80 లక్షల పని దినాలు కల్పించాలని అధికారులు టార్గెట్‌గా నిర్ణయించినా...గత అనుభవాలు, ఈ ఏడాదిలో పనులు జరుగుతున్న తీరు, కూలీల అవసరాలను పరిశీలిస్తే ఆచరణలో అమలయే పరిస్థితి లేదని అధికారుల గణాంకాలే విధితం చేస్తున్నాయి. గడిచిన ఈ రెండు మాసాల వ్యవధిలో నిర్దేశించిన లక్ష్యం ఆచరణలో అమలు కావడం లేదని తెలుస్తుంది. 2020 కోవిడ్ అనంతరం వ్యవసాయ రంగంలో చోటుచేసుకున్న మార్పుల నేపథ్యంలో జిల్లాలో వ్యవసాయ కూలీలకు పనులు గణనీయంగా తగ్గిపోయాయి. గతంలో ఏడాదంతా ఏదో ఒక పనులు ఉంటూ ఉండేవి. కానీ రానురాను వ్యవసాయంలో వచ్చిన మార్పులు, యాంత్రీకరణ కారణంగా పనుల స్వభావంలోనే మార్పులు చోటు (మిగతా 2లో)

2న తిరువూరు చైర్‌పర్సన్ ఎన్నిక

ప్రజాశక్తి-తిరువూరు: ఖాళీగా ఉన్న తిరువూరు నగర పంచాయతీ చైర్‌పర్సన్ పదవికి వచ్చే నెల రెండో తేదీన ప్రత్యేక కౌన్సిల్ సమావేశం నిర్వహించి ఎన్నిక నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని సోమవారం షెడ్యూల్ జారీ చేశారు. ఉదయం 11 నుండి 12 గంటల వరకు ఎన్నిక ప్రక్రియ ప్రారంభించి చైర్మన్ పదవికి పోటీ చేసే అభ్యర్థుల నుండి నామినేషన్లు తీసుకుంటారు. మొత్తం 20 మంది కౌన్సిలర్లలో 11 మంది హాజరైతే కోరం సరిపోతుంది కాబట్టి ఎన్నికను నిర్వహించాలి. ఒక వేళ కోరంకు సరిపడా సంఖ్య లేకపోతే మరుసటి రోజు తిరిగి ఎన్నిక నిర్వహించాలని, ఆ రోజు కూడా అలాగా కొనసాగితే మరొక తేదీని నిర్ణయించి రాష్ట్ర ఎన్నికల సంఘానికి నివేదించాలని షెడ్యూల్లో పేర్కొన్నారు. ఈ నెల 19, 20 తేదీల్లో జరగాల్సిన చైర్మన్ ఎన్నికకు మెజార్టీ సభ్యులున్న వైసిపి కౌన్సిలర్లను టిడిపి ఎమ్మెల్యే కె.శ్రీనివాసరావు, నాయకులు, కార్యకర్తలు అడ్డుకోవడంతో కోరం లేక ఎన్నికల ప్రిసైడింగ్ అధికారిణి మాధురి ఎన్నికను రద్దు చేశారు. ఈ నేపథ్యంలో ఈసారైనా ఎన్నిక సజావుగా జరుగుతుందో లేదోనని సర్వత్ర ఉత్కంఠ నెలకొంది.

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలి

విశాఖ ఉక్కు పరిరక్షణ వేదిక

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను నిలుపుదల చేయాలని, తొలగించిన కాంట్రాక్టు కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని విజయవాడ ధర్నా చౌక్‌లో విశాఖ ఉక్కు పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ధర్నాలో పాల్గొన్న వివిధ కార్మిక సంఘాలు , ప్రజాసంఘాల నేతలు.

సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణాజిల్లా కలెక్టర్ బాలాజీ

పుస్తకరూపంలో కృష్ణా జిల్లా ప్రగతి

- కలెక్టర్ డికె బాలాజీ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

కృష్ణాజిల్లా ప్రగతిని పుస్తక రూపంలో తీసుకురానున్నామని, అందుకు సంబంధించిన ప్రగతి నివేదికను సమర్పించాలనికలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశపు మందిరంలో ఆయన జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి పుస్తకం తయారీ కోసం వివిధ ప్రభుత్వ శాఖలు సమర్పించాల్సిన ప్రగతి నివేదికపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గత సంవత్సర కాలంగా సాధించిన ప్రగతిపై ఒక పుస్తకం తయారు చేస్తున్నామని, వివిధ ప్రభుత్వ శాఖలు అందుకు సంబంధించిన వివరాలను త్వరగా సమర్పించాలన్నారు. ఆయా శాఖలు చేపట్టిన ప్రధాన అభివృద్ధి పనులను తెలియజేస్తూ క్లుప్త నివేదికను అందించాలన్నారు. ముఖ్యంగా వైద్య ఆరోగ్య, జిల్లా పంచాయతీ, ఉపాధి హామీ చట్టం, డిఆర్‌డిఎ, మున్సిపల్, ఆర్డబ్ల్యూఎస్, పీఎం సూర్యఘర్, వరదల సమయంలో అందించిన సేవలు, వ్యవసాయ అనుబంధ శాఖలు, పరిశ్రమలు ఉపాధి కల్పన, రహదారులు భవనాలు, గృహ నిర్మాణం తదితర శాఖలు ప్రత్యేక దృష్టి సారించి నివేదికను సిపిఒకి సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో కే చంద్రశేఖరరావు, కేఆర్ఆర్‌సీ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, జడ్పీ ఇంచార్జి సీఈఓ ఆనంద్ కుమార్, సిపిఓ ఎస్ భీమరాజు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

పన్నుల భారాలు మోపితే ఉద్యమం తప్పదు

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్



మున్సిపల్ శాఖ విడుదల చేసిన సర్వే ఉత్తర్వులను చూపుతున్న సిపిఎం నాయకులు బాబూరావు, కాశీనాథ్, సత్యబాబు, రమణరావు, కృష్ణ

ప్రజాశక్తి-విజయవాడ

ఆస్తి పన్ను భారాలు బలవంతంగా పట్టణ ప్రజలపై మోపితే ప్రజా ఉద్యమం తప్పదని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ హెచ్చరించారు. విజయవాడ శ్రీశ్రీ భవన్‌లో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావుతో కలిసి కాశీనాథ్ మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇంటి పన్నులు పెంచడానికి మున్సిపల శాఖ నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను తక్షణం నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. గత వైసిపి ప్రభుత్వం తీసుకొచ్చిన ఆస్తి విలువ ఆధారిత ఇంటి పన్ను విధానాన్ని సమీక్షించి, పన్నుల భారం లేకుండా పాలన అందిస్తామని కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీని తుంగలో తొక్కి ఇబ్బడిముబ్బడిగా ఆస్తి పన్నులు పెంచడానికి సర్వే ప్రారంభించించడం తగదన్నారు. దీని వల్ల విజయవాడ నగర ప్రజలపై రూ.40 కోట్లకు పైగా, ఎన్‌టిఆర్ జిల్లా వ్యాప్తంగా రూ.43 కోట్లు, కృష్ణాజిల్లాపై రూ.11.74 కోట్ల అదనపు భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. 2019-20లో విజయవాడ నగరంలో రూ.102 కోట్లు ఉన్న ఆస్తి పన్ను, 2024-25 సంవత్సరంలో రూ.180 కోట్లకు పెంచారని చెప్పారు. 'ఆస్తి విలువ ఆధారిత' పన్ను విధానాన్ని తీసుకొచ్చిన వైసిపి ప్రభుత్వ హయాంలో విజయవాడ నగర ప్రజలపై ఆస్తి పన్ను భారం విపరీతంగా పెరిగిందన్నారు. మరలా ఇప్పుడు 20 శాతం అదనంగా పెంచాలని మునిసిపల్ శాఖ ఇచ్చిన ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న సర్వే పూర్తయితే అటు ఇళ్ల యజమానులపై, అద్దెదారులపై ప్రత్యక్ష, పరోక్షంగా పన్నుల మోత మోగుతుందని హెచ్చరించారు. ఎక్కడ ప్రజలు గమనించి తిరగబడతారోనని దశలవారీగా, ప్రాంతాల వారీగా బయటకు తెలియని విధంగా విఎంసి సర్వే చేస్తోందన్నారు. ప్రస్తుతం మంచినీటి ఛార్జీలు రూ.32 కోట్లు, డ్రైయినేజీ చార్జీలు మరో రూ.19 కోట్లు అదనంగా వేసి ముక్కుపిండి వసూలు చేస్తున్నారన్నారు. సూపర్ సిక్స్ వాగ్ధానాలు, ప్రజాసంక్షేమాన్ని విస్మరించిన కూటమి ప్రభుత్వం విద్యుత్ భారాలు, ఆస్తి పన్నులు పెంచడమే పనిగా పెట్టుకుందని మండిపడ్డారు. వీటన్నింటికీ వ్యతిరేకంగా అసోసియేషన్లు, సంఘాలను కలుపుకుని ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో విజయవాడ పశ్చిమ, సెంట్రల్, తూర్పు సిటీ కమిటీల కార్యదర్శులు బోయి సత్యబాబు, భూపతి రమణారావు, పి.కృష్ణ పాల్గొన్నారు.

యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం

ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు

ప్రజాశక్తి-విజయవాడ, హెల్త్ యూనివర్సిటీ

శ్వాసపై ధ్యాసతో తనువు మనసును ఏకం చేసి.. సుసంపన్న ఆరోగ్యాన్ని బాటలు వేసే యోగా ఔన్నత్యాన్ని ప్రతి కుటుంబానికి, ప్రతి వ్యక్తికీ చేరువచేసే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం నెల రోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తోందని, ఇందులో భాగంగా సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా థీమ్ యోగా కార్యక్రమాలు ప్రారంభమైనట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం) ఎం.టి.కృష్ణబాబు తెలిపారు. సోమవారం విజయవాడ బీఆర్‌టీఎస్ రోడ్డులో ఆయుష్ శాఖ, ఎన్‌టీఆర్ జిల్లా అధికార యంత్రాంగం, వీఎంసీ సంయుక్త ఆధ్వర్యంలో థీమ్ యోగా కార్యక్రమ ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణబాబు మాట్లాడుతూ సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల్లో 26 రోజుల పాటు 26 ఇతివృత్తాలతో థీమ్ యోగా కార్యక్రమాలు ప్రారంభమైనట్లు వివరించారు. రైతులు, కార్మికులు, ఉపాధి హామీ శ్రామికులు, సీనియర్ సిటిజన్స్, వికలాంగులు ఇలా సమాజంలోని ప్రతివర్గానికి యోగాను చేరువచేసేందుకే ఈ థీమ్ యోగాను నిర్వహిస్తున్నట్లు వివరించారు. కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ ఎన్‌టీఆర్ జిల్లాలో దాదాపు 15 లక్షల మందికి యోగాను నేర్పే లక్ష్యంతో గ్రామ, వార్డు సచివాలయానికి ఏడుగురు చొప్పున దాదాపు దాదాపు అయిదువేల మంది ట్రైనర్లతో ప్రజలకు యోగాసనాలు నేర్పించడం జరుగుతోందని తెలిపారు. యోగా ప్రయోజనాలపై ప్రతిఒక్కరికీ అవగాహన కల్పిస్తున్నామని, ప్రజలు తమ జీవనశైలిలో యోగాను భాగం చేసుకొని జీవితాంతం అభ్యసించేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. విజయవాడలో బీఆర్‌టీఎస్ రోడ్డును యోగా స్ట్రీట్‌గా గుర్తించి, ప్రతిరోజూ యోగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జి.వీరపాండ్యన్, ఏపీఎంఎస్ఐడీసీ వీసీ, ఎండీ గిరీష, ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్ పాల్గొన్నారు.

యోగాంధ్ర మాసోత్సవాల సందర్భంగా సోమవారం విజయవాడలోని గాంధీ హిల్‌పై గాంధీ హిల్ ఫౌండేషన్, జిల్లా యంత్రాంగం, ఏపీ టూరిజం డిపార్టుమెంటు సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొని యోగాసనాలు అభ్యసించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యోగాంధ్రలో భాగంగా ప్రజలకు యోగాతో కలిగే ప్రయోజనాలను వివరించి జీవితాంతం ఆచరించేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, జిల్లాలోని వివిధ పర్యాటక ప్రాంతాలకు వచ్చే పర్యాటకులకు కూడా యోగా ఔన్నత్యంపై అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గాంధీజీ తాత్వికత, యోగా, సాంస్కృతిక వారసత్వాన్ని చాటిచెప్పే ప్రత్యేక ప్లానిటోరియం షో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో గాంధీ హిల్ ఫౌండేషన్ ఛైర్మన్ డా. గాంధీ పీసీ కాజా, కార్యదర్శి వై.రామచంద్రరావు, సభ్యులు శివశంకర్ కస్తూరి, రావి శారద పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

హామీ లేని 'ఉపాధి'

చేసుకోవడంతో ...కూలీలకు పనులు క్రమంగా తగ్గిపోతున్నాయి. దీంతో గ్రామీణ ఉపాధి హామీ చట్టం ప్రాధాన్యత, దాని అవసరం పెరిగిపోయింది. అయితే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం క్రమంగా ఈ పథకాన్ని నిర్వీర్యం చేసే క్రమంలో చేసిన పనులకు సరైన సమయములో కూలి డబ్బులు మంజూరు చేయకపోవడం, జాబ్ కార్డులున్న శ్రామిక శ్రమశక్తి గ్రూపులకు కనీసంగా 100 రోజుల పూర్తి స్థాయిలో పని కల్పించడం లేదు. ప్రస్తుతం జిల్లాలో పంటకాలువలు బాగుచేయడం, జంగిల్ క్లియరెన్స్, కంపకొట్టడం, చెరువుల్లో కంపకొట్టడం, రైతుల పొలాల్లో నీటి కుంటలు తీయడం, గ్రామాల్లో గేదెలకు కొట్టాలు నిర్మించడం, ఉద్యానవన పంటల సాగు తదితర అనేక రకాల పనులను కూలీలతో చేయించాల్సి ఉన్నప్పటికీ ఆ దిశగా ప్రభుత్వం, అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. అంతా మొక్కుబడిగా పనులు కల్పించడం జరుగుతుందని కూలీలు మండిపడుతున్నారు. కనీసంగా పని ప్రదేశాల్లో కనీస సదుపాయాలు కూడా ఉండటం లేదు. దీంతో తీవ్రమైన ఎండలకు సొమ్మశిల్లి పోడిపోతున్నా దిక్కులేకుండా పోతోందని ఆయా గ్రామాల్లోని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పని ప్రదేశాల్లో టెంట్ వేయడం, మెడికల్ కిట్స్, మంచినీరు అందుబాటులో ఉంచాలి. కానీ ఇవ్వన్నీ కూడా పూర్తి స్థాయిలో కూలీలకు అందుబాటులో ఉండటం లేదు. చేసిన పనులకు నిర్దేశించిన గడువులోగా వేతనాలు మంజూరు కావడం లేదు. గత ఏడాది సుమారు రూ. 40 కోట్ల వరకు కూలీలకు బకాయిలుండగా, ఈ ఏడాదిలో ఇప్పటి వరకు రూ.నాలుగున్నర కోట్ల వరకు కూలీలకు వేతనాలు మంజూరు చేయాల్సి ఉంది. నిబంధనల ప్రకారం చేసిన పనులకు 15 రోజుల్లో వేతనాలు మంజూరు చేయాలి. కానీ నెలల తరబడి డబ్బులు రావడం లేదని, ఫలితంగా అప్పులు చేసి కుటుంబాలను నడుపుకోవాల్సి వస్తోందని కార్మికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని సందర్భాల్లో పనులు చేసిన కూలీలకు పే-స్లిప్‌లు ఇవ్వనందున డబ్బులు ఏ బ్యాంక్‌ల్లో జమ అయ్యాయో కార్మికులు తెలుసుకోవడం కష్టంగా ఉందని వారు వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి విషయాల్లో అంతా గందరగోళంగా ఉంటుందని అంటున్నారు. ఆందోళన అనుకోని ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు జనరల్ ఇన్సూరెన్స్ కింద రూ. రెండు లక్షల నుంచి 20 లక్షల వరకు పెంచాలని కార్మికులు, వ్యవసాయ కార్మిక సంఘాలు చేస్తున్న న్యాయమైన డిమాండ్ ఏళ్ల తరబడి ప్రభుత్వాలు అమలు చేయడం లేదు. ఇప్పటికయినా జిల్లాలోని గ్రామీణ స్థాయి కూలీలకు 200 రోజుల పాటు పనులు కల్పించి, కనీస వేతనం రూ. 600 ఇవ్వాలని, జనరల్ ఇన్సూరెన్స్ (ప్రమాద బీమా) కింద రూ. 20 లక్షలు మంజూరు చేయాలని, పని ప్రదేశాల్లో జాగ్రత్తలు తీసుకోవాలని, మంచినీరు సదుపాయం కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోటా కళ్యాణ్ డిమాండ్ చేస్తున్నారు.

యోగాంధ్ర పోటీల్లో పాల్గొనండి : కలెక్టర్

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: యోగాసనాల విశిష్టత గురించి ఆలోచింపజేసేలా ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు యోగాంధ్ర-2025 పోటీలను నిర్వహించి విజేతలను సత్కరించడం జరుగుతుందని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసనాల ప్రదర్శన (సూర్య నమస్కార్ ఛాలెంజ్, ప్రాణాయామం, మెడిటేషన్), ఆర్టిస్టిక్ యోగా (యోగా సాంగ్, యోగా పెయింటింగ్, యోగా స్కిట్, రోల్‌ప్లే), వైజ్ఞానిక యోగా (యోగా క్విజ్, యోగా పోస్టర్, యోగా స్లోగన్, యోగా ఎస్సే), యోగా షార్ట్‌ఫిల్మ్, యోగా ఫోటోగ్రఫీలో పోటీలు జరుగుతాయని, గ్రూప్ విభాగంలో సింక్రనైజ్డ్ గ్రూప్ యోగా, మిక్స్‌డ్ ఏజ్ గ్రూప్ యోగా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జూనియర్ గ్రూప్ (10-18 ఏళ్లు), యంగ్ గ్రూప్ (19-35 ఏళ్లు), సీనియర్ గ్రూప్ (35 ఏళ్లు, ఆపైన) కేటగిరీల్లో పోటీలు జరుగుతాయని.. గ్రామ, వార్డు స్థాయి పోటీలు మే 26 నుంచి 30వ తేదీ వరకు జరుగుతాయని.. ఔత్సాహికులు ఆయా గ్రామ పంచాయతీకార్యదర్శిని సంప్రదించాలని సూచించారు. లియోగా స్లోగన్, యోగా షార్ట్‌ఫిల్మ్, యోగా ఫొటోగ్రఫీలి విభాగాల్లో పోటీపడాలనుకునే ఔత్సాహికులు తమ ఎంట్రీలను జూన్ 10వ తేదీలోగా ntrdistyogandhracomp25@gmail.com మెయిల్‌కు పంపించాల్సి ఉంటుందన్నారు. తమ ఎంట్రీలతో పాటు పేరు, చిరునామా, మొబైల్ నంబరు తదితర వివరాలను తెలియజేయాలని, పోటీలకు సంబంధించి పూర్తి వివరాలకు 79818 78013 (డా. రత్నప్రియదర్శిని) నంబరులో సంప్రదించవచ్చని సూచించారు. వివిధ పోటీల్లో విజేతలకు అవార్డుల ప్రదానం ఉంటుందని, ఔత్సాహికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

ప్రతి ఫిర్యాదును శాశ్వతంగా పరిష్కరించాలి

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు ప్రధాన కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూమ్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను అదనపు కమిషనర్ డాక్టర్ డి చంద్రశేఖర్ నిర్వహించారు. ప్రజలు తీసుకువచ్చిన ఫిర్యాదులను, శాఖధిపతులు స్వీకరించారు. ప్రతి ఫిర్యాదుదారులకు తమ స్వయంగా వచ్చి పరిశీలించి శాశ్వతమైన పరిష్కారాన్ని తీసుకొచ్చే విధంగా చూస్తామని తెలియపరిచారు. సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 20 ఫిర్యాదులను అధికారులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కలెక్టరేట్లో 167 అర్జీలు స్వీకరణ

ప్రజాశక్తి-విజయవాడ: సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా 167 అర్జీలు స్వీకరించినట్లు డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం తెలిపారు. ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను ఆయా జిల్లా అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, గడువులోగా అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ నెల 12వ తేదీన జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో నగరంలోని 21వ డివిజన్‌కు చెందిన సింహాద్రి క్షీరవర్ధి, విజయవాడ రూరల్ మండలం గొల్లపూడికి చెందిన అన్నవరపు వరప్రసాద్‌లు తాము నిరుపేద కుటుంబాలకు చెందినవారమని ఎలాంటి జీవనాధారం లేదని, నడవలేని స్థితిలో ఉన్న తమకు మూడు చక్రాల సైకిళ్లను అందజేసి ఆదుకోవాలని తద్వారా ఏదో ఒక జీవన మార్గాన్ని వెతుక్కుంటామని అర్జీలను సమర్పించారు. దీనిపై స్పందించిన జిల్లా యంత్రాంగం దివ్యాంగుల అర్హతలను పరిశీలించి దివ్యాంగులకు మూడు చక్రాల సైకిళ్లను సమకూర్చడంపై జిల్లా రెవెన్యూ అధికారి దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకుల సహాయంతో సోమవారం కలెక్టరేట్‌లో ఇద్దరు దివ్యాంగులకు ట్రైసైకిళ్లను అందించారు. అతి తక్కువ సమయంలో తమకు ఉచితంగా వాహనాలు అందజేయడంపై లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు.

మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం 2వ అదనపు జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో

I.A. No. 429/2024 in O.S. No. 93/2023

బిట్వీన్ :

చందన పుణ్యవతి .... పిటీషనర్/ వాది

మరియు

1) చలపాటి లక్ష్మీపతి (డైడ్)

2) చలపాటి కాశీ విశ్వేశ్వరమ్మ @ కాశీ ఈశ్వరమ్మ (ప్రపోజ్డ్ పార్టీ) ..... రెస్పాండెంట్స్ / ప్రతివాదులు టు,

2వ రెస్పాండెంట్/ ప్రతివాది :

చలపాటి కాశీ విశ్వేశ్వరమ్మ @ కాశీ ఈశ్వరమ్మ, W/o (లేటు) లక్ష్మీపతి, R/o. డోర్ నెం. 2/74, కొంకేపూడి, పెడన మండలం, కృష్ణాజిల్లా.

పై నెంబరు దావాలో మరణించిన చలపాటి లక్ష్మీపతి గారి వారసురాలైన వారి భార్య అయిన చలపాటి కాశీ విశ్వేశ్వరమ్మ @ కాశీ ఈశ్వరమ్మ అనే మిమ్ములను వారసులుగా చేర్చుమని పై I.A. No. 429/2024 పిటీషనర్ దాఖలు చేసియున్నారు. కావున సదరు I.A. No. 429/2024 లో 2వ రెస్పాండెంటు / ప్రతివాది అయిన మీకు నోటీసు అమలు నిమిత్తం ది. 27-6-2025నకు వాయిదా అయివున్నది. కావున సదరు వాయిదారోజున ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ పై కోర్టువారి యెదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనియెడల మీ పరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించబడునని ఇందుమూలంగా తెలియచేయటమైనది.

మచిలీపట్నం,

ది.26-5-2025 **వి.వి.వరదరాజులు**

పిటీషనర్/వాది తరఫున న్యాయవాది.

MUNICIPAL ADMINISTRATION DEPARTMENT

PEDANA MUNICIPALITY

E- PROCUREMENT NOTICE

Name of the work: 1) Providing CC road in 17th ward, under Municipal General funds. (5th call)

Estimate Contract Value: - Rs. 2,39,451/-

Last date/Time of receipt of tender: 30.05.2025 at 4.30 PM

Name and Address of the Municipal Commissioner:

Municipal Commissioner, Pedana Municipality

PIN Code No: 521366 Fax: 08672-248639

Further details can be seen @ e procurement market place

http://tender.apeprocurement.gov.in

sd/- M.Gopala Rao,
Commissioner,
Pedana Municipality.

తిరువూరు నగర పంచాయతీ

ఇ ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు

అర్.ఓ.సి నెం.679/2016/ఇ1, **తేది: 26-05-2025.**

తిరువూరు నగర పంచాయతీ నందు 15వ ఆర్థిక సంఘం అన్-టైడ్ నిధుల నుండి సి.సి రోడ్లు, సి.సి డ్రైన్లు నిర్మాణము పనులు చేయుటకు, సాధారణ నిధుల నుండి భగత్‌సింగ్ కాలనీ, పాత తిరువూరు వాటర్‌ట్యాంకు దగ్గర గ్రావెల్‌ఫిల్లింగ్ చేయుటకు టెండర్లు పిలువడమైనది.

1) బిడ్ స్వీకరణకు ప్రారంభ తేది : 26-05-2025, సాయంత్రం గం 4:00

2) బిడ్ స్వీకరణకు ఆఖరి తేది : 09-06-2025, సాయంత్రం గం 4:00

మూడవ కాల్ టెండర్ : తిరువూరు నగర పంచాయతీ నందు సాధారణ నిధుల నుండి మేజర్ డ్రైన్స్ నందు పూడిక తీయు పనులు చేయుటకు టెండరు పిలువడమైనది.

1) బిడ్ స్వీకరణకు ప్రారంభ తేది : 26-05-2025, సాయంత్రం గం 4:00

2) బిడ్ స్వీకరణకు ఆఖరి తేది : 29-05-2025, సాయంత్రం గం 4:00

కావున పై పనుల పూర్తి వివరములకు మరియు www.tender.apeprocurement.gov.in చూడవచ్చును. అని తెలియజేయడమైనది.

సం/- కమీషనర్,
తిరువూరు నగర పంచాయతీ.

'మీకోసం' అర్జీలు సత్వరమే పరిష్కరించాలి : కలెక్టర్

సమస్యలు వింటున్న ఎస్‌పి గంగాధరరావు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : మీకోసం అర్జీల పరిష్కారంపై ప్రజల్లో ఆసంతప్తి ఉందని, అలాగే జిల్లాలో మంచి అభిప్రాయం లేదని ఇది చాలా విచారించదగ్గ విషయం అని జిల్లా కలెక్టర్ డి కె బాలాజీ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ సమావేశ హాలులో సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి, ఆర్డిఓ కే స్వాతి లతో కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదికు-మీకోసం కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరిం చారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ మీకోసం అర్జీల పరిష్కారంపై మొదట్లో బాగున్నప్పటికీ తరువాత రాను రాను ప్రజల్లో అసంతప్తి ఏర్పడిందన్నారు. కాబట్టి. ప్రజల్లో సంతప్తి స్థాయి పెరిగేలా చూసుకోవలసిన బాధ్యత అధికారులు, ఉద్యోగులపై ఉందన్నారు. ఇందులో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించిన క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో మీకోసం కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు 23,117 అర్జీలు అందగా, ఇప్పటివరకు 21,269 అర్జీలు పరిష్కరించడం జరిగిందని స్పష్టం చేశారు. మిగిలిన 1848 అర్జీలు కూడా సత్వరమే పరిష్కరించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 145 అర్జీలు వచ్చినట్లు కలక్టర్ కార్యాలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో ఇన్చార్జి సీఈవో ఆనందకుమార్, డ్వామా, డి ఆర్ డి ఏ, మెప్మా పి డీలు శివప్రసాద్, హరిహరనాథ్, సాయిబాబు, పంచా యతీరాజ్ ఎస్. ఈ .రమణారావు, అధికారులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి : ఎస్‌పి

ప్రజలు ఎదుర్కొనే సమస్యలను చట్టపరిధిలో పరిష్కరించడానికి కష్ణా జిల్లా పోలీస్ శాఖ ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందని, జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు సూచించారు.జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మీ కోసం లో ఇచ్చిన అర్జీలను చిత్తశుద్ధితో పరిష్కారానికి కషి చేస్తామని హామీ ఇచ్చారు.

విక్రయానికి సిద్ధంగా వరి విత్తనాలు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : అచార్య ఎస్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ పరిశోధనా స్థానము మచిలీపట్నం వారి ద్వారా రైతులకు వరి విత్తనాలు విక్రయానికి సిద్ధవంగా ఉన్నావని వ్యవసాయ పరిశోధనా స్థానము, మచిలీపట్నం, ప్రిన్సిపల్ శాస్త్రవేత్త (ప్లాంట్, బ్రీడింగ్)డా.కె నాగేంద్రరావు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ విత్తనాలు ఉపయోగించుకొని రైతులు అధిక దిగుబడులు సాధించ వచ్చు అని ఆయన కోరారు. పరిశోధనా స్థానంలో యం.సి.యం. 100 రకం ఫౌండేషన్ విత్తనం కేజి. రూ.42 ,యం.సి.యం. 103 రకం ఫౌండేషన్ విత్తనం కేజి. రూ. 47, యం సి యం 125 రకం విత్తనం రూ.50 ,మినుమువిత్తనం ఎల్ బి జి 884 రకం విత్తనం. రూ.150 చొప్పున అమ్మాకానికి అందుబాటులో ఉన్నాయని ప్రిన్సిపల్ శాస్త్రవేత్త తెలిపారు. వరివిత్తనాలు కావలసిన రైతులు ఫోన్. నెం. 9440853096 ను సంప్రదించాలని కోరారు.

యోగాపై అవగాహన కల్పించాలి

ప్రజాశక్తి-ఉయ్యూరు : యోగాపై ప్రజల్లో అవగాహన కల్పించి యోగాడే కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని ఎంపీడీవో జీఎస్వి శేషగిరిరావు అన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో సో మ వారం ఎంపీడీవో అధ్యక్షతన మండల స్థాయి యోగా కమిటీ సమావేశము నిర్వహిం చి యోగా గురించి గ్రామాల్లో చేపట్టవలసిన కార్యక్రమాలపై చర్చించారు. ఈ నెల 31 వరకు మండల పరిషత్ కార్యలయంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బం ది, స్వయం సహాయ సంఘాల మహిళలు, ఉపాధి హామీ కార్మికులకు దశ లవారిగా యోగా శిక్షణ తరగతులు నిర్వహించాలని నిర్ణయించారు. యోగాపై అవగాహన కల్పించేందుకు బుధవారం మండల స్థాయిలో ఉయ్యూరులో పెద్దయెత్తున ర్యాలీ నిర్వహించనున్నట్టు ఎంపీడీవో తెలిపారు. జూన్ 2 నుండి యోగాపై వ్యాసరచన, వక్తత్వం, గీతాలు, నినాదాలు, సూర్య నమస్కారాలు, రంగోలి వంటి పోటీలు నిర్వహించి విజేతల కు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందచేస్తామని తెలిపారు. తహసీల్దార్ ఎం సురేష్ కుమార్, రూరల్ ఎస్సై కె. సురేశ్ బాబు, మండల వ్యవసాయ అధికారి నిస్సీగ్రేస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కుంగిన కోడూరు-అవనిగడ్డ ప్రధాన రహదారి

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు-అవనిగడ్డ ప్రధాన రహదారి నిర్మాణం పూర్తికాక ముందే కుంగిపోతుంది. జయపురం కొత్తపాలెం గ్రామాల మధ్య రెండు చోట్ల 100 మీటర్ల మేరకు రోడ్ పంట కాలువలోకి జారీ కుంగిపోతుంది. నిర్మాణ సమయంలో రోడ్ పక్కన పంట కాలువ అంచున మట్టి తీసి రోడ్ ఎర్త్ వర్కు చేయుట కారణంగా నేడు రోడ్డు కుంగి పోతుందని మండల ప్రజలకు వాపోతున్నారు.

మురుగు సమస్యను పరిష్కరించాలని ఆందోళన

ఆందోళన చేస్తున్న శ్రీకాళహస్తి కాలనీ ప్రజలు

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ కాళహస్తికాలనీలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వెనుక గల ఖాళీ ప్రదేశం మురుగునీటితో నిండి దుర్వాసన వస్తుందని, అంటు వ్యాధులు ప్రబలే ప్రమాదం వున్నా, అధికారు పట్టించకోవడంలేదని కాలనీ ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం కాలనీవాసులు సిపిఎం మండల కార్యదర్శి ఆర్సిపి రెడ్డి ఆధ్వర్యంలో సచివాలయాధికారికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భగా ఆర్సీపీ రెడ్డి మాట్లాడుతూ గత ఇరవై సంవత్సరాల నుండి కాలనీ వాసుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వము నిర్లక్ష్యం చేస్తుందని ఇప్పటికైనా పరిష్కరించకపోతే ఆందోళన చేయక తప్పదని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు రజని, కొండా, సురేంద్ర, కొనతం నాగమణి, షేక్ నసీమా, రాజ్యలక్ష్మి, మేరీ, జయమ్మ, పలువురు కాలనీ వాసులు, పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

మజ్జిగ పంపిణీ చేస్తున్న ముఠా కార్మికులు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం బజారు ముఠా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మానవతా సేవా సమితి చలువ శిబిరంలో సోమవారం మజ్జిగ పంపిణీ చేశారు. సేవా సమితి అధ్యక్షులు మడిపల్లి బాలకష్ణ, ముఠా వర్కర్స్ నాయకులు పడమటి శ్రీను, వెంకటేశ్వరరావు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలకష్ణ మాట్లాడుతూ.. రెండు నెలలుగా చల్లని నీటి పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి నెల ఐదు రోజులపాటు మజ్జిగ పంపిణీ జరుగుతుందన్నారు. దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహకారం ఇవ్వడంతో మజ్జిగను ప్రయాణికులకు, ప్రజలకు అందజేస్తున్నట్లు తెలిపారు. ముఠా కార్మికులకు ధన్యవాదాలు చెప్పారు.

కార్మికుల ఆరోగ్య భద్రతకు చర్యలు తీసుకోవాలని వినతి

వినతిపత్రం అందిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : మచిలీపట్నం కార్పొరేషన్ పరిధిలో పని చేస్తున్న రెగ్యులర్,కాంటాక్ట్ ఉద్యోగుల కార్మికుల ఆరోగ్యభద్రతకు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ మచిలీపట్నం నగర కమిటీ (సిఐటి యు) ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ డి కె బాలాజీకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా యూనియన్ నాయకులు ,సిఐటియు కష్ణా జిల్లా ఉపాధ్యక్షులు బూర. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మచిలీపట్నం కార్పొరేషన్ పరిధిలోసుమారు 600 మంది రెగ్యులర్, కాంటాక్ట్ ఉద్యోగులుగా పనిచేస్తున్నారని వీరందరికీ గత రెండు సంవత్సరాల నుంచి సబ్బులు, చెప్పులు, కొబ్బరి నూనెలు ఇవ్వక పోవడంతో కార్మికులు అనేక అవస్థలు ఎదుర్కొం టునారన్నారు. కాబట్టి వారికి ఇవ్వాల్సిన సబ్బులు,చెప్పులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. వారు మట్టి, చెత్త కుప్పలో, దుర్భరమైన పనిచేస్తున్న వీరికి వారి చేతులు, కాళ్లు శుభ్రం చేసుకోవడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి సబ్బులు, చెప్పులు కొబ్బరి నూనె లాంటి సౌకర్యాలను ఇవ్వకుండా మున్సిపల్ అధికారులు సంవత్సరాల తరబడి టెండర్ల పేరుతో కాలయాపన చేస్తున్నా రన్నారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం నుంచి రావాల్సిన సరెండర్ లీవులు,డిఏలు ప్రభుత్వం కోత పెడుతుంటే, ఇక్కడ అధికారులు మౌలిక వసతులు కల్పించ కుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. అదేవిధంగా గత కాలంలో పర్మినెంట్ కార్మికులకు ఆదివారం రోజంతా సెలవుగా ఉండేదని కరోనా లాక్డౌన్ ల పేరుతో సెలవును రద్దు చేశారన్నారు. కాబట్టి కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో యూనియన్ అధ్యక్షురాలు సి హెచ్ బుల్లెమ్మ, సిఐటియు మండల కార్యదర్శి సి హెచ్ జయ రావు, గుర్రం నాగేశ్వరమ్మ, లక్ష్మీ కుమారి తదితరులు ఉన్నారు.

ట్రాక్టర్ పై నుండి పడి మహిళ మృతి

ప్రజాశక్తి-కంకిపాడు : ట్రాక్టర్ కిందపడి మహిళ మృతిచెందిన సంఘటన కంకిపాడు పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఉయ్యూరు మండలం పెద ఓగిరాల గ్రామానికి చెందిన ఘంటసాల రాధారాణి (44) చలివేంద్రపాలెంలోని ఇటుకల తయారీ బట్టీలో కూలీగా పనిచేస్తుంటుంది.సోమవారం ఉదయం కానూరులో ఇటుక లోటు చేసేందుకు ట్రాక్టర్‌పై రాధారాణి, మరికొందరు వెళుతుండగా తాడిగడప సెంటర్‌కు వచ్చే సరికి ట్రాక్టర్, ట్రక్కుతో కలిపే లింక్ తెగిపోవటం వల్ల ఆమె ట్రక్కు కిందపడి మృతిచెందింది. మత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉయ్యురు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పెనమలూరు పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు .

ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించాలి

వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడలో అస్తవ్య స్తంగా బస్సులు, ఆటోలు నిలపడం వలన ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడు తుందని ఈ విష యంపై తగిన చర్యలు తీసుకోవాలని మాన వత స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు ఏ గోపిరెడ్డి, సిపిఎం పట్టణ కార్యదర్శి ఆర్ సి పి రెడ్డిలు ఆర్డీవో బాలసుబ్రహ్మణ్యంకి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుడివాడ పట్టణంలోని మార్కెట్ సెంటర్ సర్కిల్ వద్ద ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ కాలేజీ బస్సులు ఆటోలు నిలపడం వలన వెనుకగా వస్తున్న వాహనాలకు, ప్రజలకు అసౌకర్యం కలుగుతుందన్నారు. ట్రాఫిక్ పోలీసులకు తగు సూచనలు చేసి మార్కెట్ సర్కిల్లో ఎటువంటి వాహనాలు నిలపకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. విజయవాడ, జంక్షన్ వైపు నుంచి వచ్చే బస్సులు ఉపద్రష్ట బిల్డింగ్ కార్నర్ వద్ద కాకుండా కొంచెం ముందుకి గులాబ్ చంద్ కాంప్లెక్స్ ముందు బస్సులు నిలపాలని, అలాగే జంక్షన్ వైపు వెళ్ళు బస్సులు వినాయకుడి గుడి కాంప్లెక్స్ వద్ద బస్సులు నిలిపే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ కొండ, పి రజిని, జి రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.

తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని వినతి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : విశాఖ స్టీల్ ప్లాంట్ లోతొలగించిన కాంట్రాక్టు కార్మికులందరినీ తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ డి కె బాలాజీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మచిలీపట్నం కార్యదర్శి సి హెచ్ జయ రావు మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ లో ప్రైవేటీకరణలో భాగంగా తొలగించిన కాంట్రాక్టు కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే కార్మికులకు కనీస వేతనం 26 వేలు వేతనం అమలు చేయాలన్నారు.అదేవిధంగా రెగ్యులర్ ఉద్యోగులకు సక్రమంగా జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ కాకుండా రక్షిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పవన్ కళ్యాణ్ పురందరేశ్వరి లు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. సిఐటియు అధ్యక్షులు బూర. సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

తనిఖీ చేస్తున్న ఎడిఎ భవానీ

విత్తన షాపుల్లో తనిఖీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని విత్తనం షాపులను జగ్గయ్యపేట ఎడిఎ భవానీ సోమవారం తనిఖీలు నిర్వహించారు. విత్తన షాపు లైసెన్స్, బిల్ బుక్స్, స్టాక్ రిజిస్టర్లు, పిసిలు ఇన్వాయిసులు, తనిఖీ చేశారు. పత్తి విత్తనాల ధర ఎంఆర్‌పి 901 రూపాయలుగా నిర్ణయించబడింది. విత్తనాలు ఎంఆర్‌పి ధరలకు అమ్మాలని సూచించారు. రైతులు విత్తనాలు తీసుకునేటప్పుడు బిల్స్ జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని తెలిపారు. గ్రామాల్లో ఎక్కడైనా విత్తనాలు విడిగా తెల్ల గుడ్డ సంచుల్లో అమ్మినట్లు తెలిస్తే వెంటనే వ్యవసాయ శాఖ వారికి సమాచారం అందించాలని కోరారు. జగ్గయ్యపేట మార్కెట్ యార్డ్‌లోని ఇంటిగ్రేటెడ్ అగ్రిల్యాబ్‌లో రైతులకు ఉచితంగా విత్తన పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట ఎఒ వరలక్ష్మి పాల్గొన్నారు.

పేర్ని నాని క్షమాపణ చెప్పాలి

ప్రజాశక్తి మచిలీపట్నం అర్బన్ : ఊపిరి ఉన్నంతవరకు పేదలకు అండగా నిలిచిన వంగవీటి మోహన రంగాను ఫేక్ పట్టాలు ఇచ్చిన వల్లభనేని వంశీతో పోల్చడం పేర్ని నాని దిగజారుడుతనానికి నిదర్శనంగా తెలుగుదేశం నేతలు పేర్కొన్నారు. సోమవారం మచిలీపట్నంలో ఏర్పాటు చేసిన పత్రికలు సమావేశంలో వారు మాట్లాడుతూ జైలులో ఉన్న వంశీకి వైసీపీ వాళ్లే హాని కలిగించేలా పేర్ని నాని వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. రేషన్ బియ్యం మాయం కేసులో, ఫేక్ పట్టాల పంపిణీ కేసులో పేర్ని నాని నిందితుడు గా ఉండగా ఆ కేసుల్లో విచారణ త్వరలోనే ప్రారంభమవుతుందన్నారు. వంగవీటి మోహన రంగా మరణంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి, బియ్యం దొంగ పేర్ని నాని తక్షణమే కాపులకు క్షమాపణ చెప్పాలని మచిలీపట్నం 6వ డివిజన్ టీడీపీ ఇన్ ఛార్జ్ దిలీప్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐ దిలీప్ కుమార్, పి.వి. ఫణి కుమార్ తో పాటుగా తెలుగుదేశం పార్టీ ఆరో వార్డు నాయకులు, నూకల శేషుబాబు, మత్తి వెంకటేశ్వరరావు, తోట వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

మహానాడుకు తరలిన టిడిపి శ్రేణులు

ప్రజాశక్తి - అవనిగడ్డ : కడపలో జరుగుతున్న మహానాడుకు అవనిగడ్డ నుండి పెద్ద సంఖ్యలో టిడిపి కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు. నియోజకవర్గ టిడిపి నేత ఎన్నారై బొ బ్బా గోవర్ధన్ పార్టీ కార్యాలయం దగ్గర నుండి మహానాడుకు వెళ్లేందుకు వాహనాల సమకూర్చగా దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అవనిగడ్డ నుండి పదికారులలో పార్టీ నేతలు తరలి వెళ్లారు. నియోజకవర్గం నుంచి 50 కి పైగా కార్లు బస్సులలో కార్యకర్తలు మహానాడుకు వెళ్ళినట్లు గోవర్ధన్ తెలిపారు. మహానాడు బహిరంగ సభకు వెళ్లే వారికోసం గోవర్ధన్ సౌజన్యంతో ఈనెల 28వ తేదీన ఆరు మండలాల నుండి ప్రత్యేకంగా టూరిస్ట్ బస్సులు ఏర్పాటు చేశామని కొల్లూరు వెంకటేశ్వరరావు తెలిపారు. బహిరంగ సభకు హాజరయ్యే వారు తప్పక తమ సభ్యత్వ కార్డు గాని, ఆధార కార్డు నకలు గాని తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కర్ర సుధాకర్, నాగాంజనేయులు, చిట్టా అన్నపూర్ణయ్య, మేడికొండ విజయ్, పాల్గొన్నారు.

గ్రంథాలయాల్లో శిక్షణా తరగతులు

విజయవాడ : విజయవాడ ఠాగూర్ గ్రంథాలయంలో వేసవి శిక్షణా శిబిరం విద్యార్థులకు క్విజ్ కాంపిటీషన్ పోటీలు నిర్వహించినట్లు లైబ్రేరియన్ కె.నాగరాజు తెలిపారు. విద్యార్థి వికాస వాహిని అధ్యక్షులు విద్యార్థి వి.వేములపల్లి కేశవరావు, ఎగ్జిక్యూటివ్ ఎం.శ్రావణి నిర్వహించారు. ప్రథమ బహుమతి నిహార్, ద్వితీయ బహుమతి రూపేష్, తృతీయ బహుమతి జ్యోత్స్న గెలపొందారు. వీరికి విద్యార్థి వికాస వాహిని సంస్థ తరుపున ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి కె.నాగరాజు, ఉపాధ్యాయులు కె.వి.ఎస్.ఈశ్వరరావు, స్వాతి పూర్ణిమ, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కథల పుస్తకాలు చదివించటం

మైలవరం : స్థానిక శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణా శిబిరంలో భాగంగా విద్యార్థులకు సోమవారం కథల పుస్తకాలు చదివించి కథలు చెప్పించారు. అనంతరం జిల్లా పరిషత్ హైస్కూల్ మైలవరం ఫిజికల్ డైరెక్టర్ ఎం.రవికుమార్ విద్యార్థులకు మ్యూజికల్ చైర్స్, లెమన్ అండ్ స్పూన్ ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

విజయవాడ ఠాగూర్ గ్రంథాలయంలో...

జగ్గయ్యపేట : పట్టణంలోని గ్రేడ్ 1 శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతులలో భాగంగా సోమవారం విద్యార్థులకు మొదటిగా పుస్తక పఠనం చేయించారు. ఉపాధ్యాయుడు సీతారాం రీజనింగ్ మ్యాథ్స్‌లో శిక్షణ ఇచ్చారు. అనంతరం విద్యార్థులకు ఫన్నీ గేమ్స్ ఆడించారు. ఈ కార్యక్రమంలో కవి, ఉపాధ్యాయులు దోసపాటి నాగేశ్వరరావు, ఉపాధ్యాయులువినోద్ బాబు, సిబ్బంది జె శ్యామల, రమేష్, రాము పాల్గొన్నారు.

మైలవరం గ్రంథాలయంలో విద్యార్థుల ఆటలు

జగ్గయ్యపేట గ్రంథాలయంలో ...

మండలి బుద్ధ ప్రసాద్ జన్మదిన వేడుకలు

బుద్ధ ప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా గాంధీ క్షేత్రంలో కేక్ కట్ చేసి నాయకులు కార్యకర్తలకు తినిపిస్తున్న చిలకలపూడి పాపారావు మట్టి వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - అవనిగడ్డ : అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ జన్మదిన వేడుకలు అవనిగడ్డలో ఘనంగా నిర్వహించారు. సోమవారం గ్రామీణ యువజన వికాస సమితి ఆధ్వర్యంలో బుద్ధ ప్రసాద్ కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి మండల పార్టీ కార్యాలయం వద్ద మండల పార్టీ అధ్యక్షులు యా సం చిట్టిబాబు ఆధ్వర్యంలో కూటమి నాయకులతో కలిసి నిర్వహించిన జన్మదిన వేడుకలలో జనసేన జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మతి వెంకటేశ్వరరావు, ఉమ్మడి జిల్లాలు అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్ లు పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజీవ్ సెంటర్లో నీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో శ్రీ రాజశేఖర్ స్వామి దేవాలయం శ్రీ లంకమ్మ అమ్మవారి దేవాలయాలలో ఎమ్మెల్యే పేరట ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండలి వెంకటకష్ణారావు విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. అక్కడనుండి ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో రోగులకు సిబ్బందికి పళ్ళు రొట్టెలు పంపిణీ చేశారు కాగా జనసేన పార్టీ సీనియర్ నాయకులు అన్నపురెడ్డి వెంకటస్వామి ఆధ్వర్యంలో వంతెన సెంటర్లో గ్రామస్తులకు 250 జామ మొక్కలు పంపిణీ చేశారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో జనసేన పార్టీ నాయకులు అన్నపరెడ్డి రామదాసు 40 మంది పారిశుద్ధ్య కార్మికులకు వస్త్ర దానం చేశారు. కాగా గ్రామ మాజీ సర్పంచ్ టిడిపి నాయకులు కడప శ్రీనివాస ఆధ్వర్యంలో అవనిగడ్డ స్టేట్ బ్యాంక్ సెంటర్లో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, విజయ్ కష్ణ గ్యాస్ ఎంటర్ప్రైజెస్ నిర్వాహకులు మతి శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీలు మొర్ల విజయలక్ష్మి, బండి కనకదుర్గ, మత్తి వెంకటేశ్వరరావు, కోడూరు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు బండే శ్రీనివాసరావు పాల్గొని మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరం సాయంత్రం అన్నపురెడ్డి వెంకటస్వామి ఆధ్వర్యంలో గాంధీ క్షేత్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఏపీ అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు ప్రాజెక్టు ఏరియా కమిటీ చైర్మన్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గుడివాక శివరావు సీనియర్ నాయకులు బచ్చు వెంకట్నాథ్ ప్రసాద్, టిడిపి ఎస్సీ సెల్ నాయకులు మాచవరపు ఆదినారాయణ, టిసి వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్ అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, చందన నరసింహారావు బడే సుబ్బారావు కనకాల సత్యంబాబు, పులిగోరు రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

బుద్ధ ప్రసాద్ జన్మదినోత్సవం సందర్భంగా జామ మొక్కలు బహుకరిస్తున్న దశ్యం

20 వార్డులకు తొలగిన తాగునీటి ఇబ్బందులు

ప్రజాశక్తి - నందిగామ : మున్సిపల్ కమిషనర్ ఇవి రమణబాబు ముందు చూపుతో సక్రమంగా పట్టణంలో 20 వార్డులకు తాగునీరు అందుతోంది. నందిగామ పట్టణంలో గతం కంటే మంచినీటి సరఫరా మెరుగుపడిందని చెప్పటంలో అతిశయోక్తి లేదు. నందిగామ పట్టణంలో ఐదు సంవత్సరాల కాలంలో ప్రతి వేసవికాలంలో మంచినీళ్లు భూగర్భ జలాలు అడుగంటి మంచినీళ్ల కోసం ట్రాక్టర్లను పెట్టి మంచినీటిని కొనుక్కున్న అపార్ట్‌మెంట్ వాసులకు, పట్టణ ప్రజలకు నేటి వేసవికాలంలో ఆ బాధ లేకుండా పోయింది. గతంలో ఎండాకాలంలో వార్డుల్లో వారం, పది రోజులకు ఒకసారి వచ్చే మంచినీరు రోజు విడిచి రోజు రావడం పట్ల పట్టణ వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గత డిసెంబర్ నుండే నందిగామ పట్టణ వాసులకు వేసవికాలంలో తాగునీరు ఇబ్బంది రాకూడదు అనే కృతనిశ్చయంతో కమిషనర్ ఇ.వి.రమణబాబు తాగునీటి సమస్య పరిష్కారానికి రూపకల్పన చేశారు. రూ. 2.50కోట్ల రూపాయలతో నగరంలో మారుమూల ప్రాంతాల్లో పైప్‌లైన్లకు కొత్త వాల్ ఏర్పాటు చేసి, షిఫ్ట్ వారీగా మంచినీటి సరఫరా చేయడం, ఆర్ అండ్ బి రోడ్‌లో ఉన్న వాల్స్ మార్చడం, కీసర మునేరు స్కీముల దగ్గర అదనంగా కొత్త బోర్లు వేసి పానెల్స్ వేసి స్విచ్ బోర్డులు, డివిఆర్ కాలనీ, ముక్కపాటి కాలనీ, హరిజనవాడ, రైతుపేట కొంత భాగం పైప్‌లైన్ వేశారు. ప్రధాన వీధులన్నింటికీ పైప్ లైన్స్ వేయడం మంచినీటి స్కీముల వద్ద అదనంగా బోర్ లైన్ వేయడం పైప్, రైతు పేట సిఎమ్ రోడ్ ,డివిఆర్ కాలనీలో పైప్‌లైన్ లీకేజీలను ఎప్పటికప్పుడు యుద్ధ ప్రాతిపదికన చేయించి ప్రజలకు మంచినీటి సరఫరాలు అంతరాయం లేకుండా చూడటం కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ప్రజలు నుండి వచ్చిన సమస్యలను ఎప్పటికప్పడు కమిషనర్ పరిష్కరించారు. జనవరిలోనే కీసర, మునేటిలో నీటి ప్రవాహానికి ఆనకట్ట వేసి నీటిని (నిలవజేసి ఇంకుడు గుంటల్లా) కొత్త బోర్లను భూమిలోకి దించడంతో ఇప్పుడు నీటి కొరత లేకుండా ఉంది. ఇన్ని సమస్యలను అధిగమించి రేయింబవళ్లు కష్టపడిన ఇంజనీరింగ్ సిబ్బందిని నందిగామ మున్సిపాలిటీ పట్టణ కమిషనర్ అభినందించారు.

నీటిని వదులుతున్న మున్సిపల్ కమిషనర్

బాలుడి కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : గొల్లపాలెం గట్టు ప్రాంతానికి చెందిన తమ్మా కృష్ణ, లలిత దంపతుల కుమారుడు, తమ్మా మానస్ (8) ఆదివారం ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై మరణించాడు. విషయం తెలుసుకున్న పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కూటమి నేతలతో కలిసి సోమవారం పరామర్శించారు. మానస్ మృతదేహానికి నివాళులర్పించారు. 50వ డివిజన్ టిడిపి అధ్యక్షులు కొప్పుల గంగాధర్, జనసేన అధ్యక్షులు రెడ్డిపల్లి గంగాధర్, బీజేపీ డివిజన్ అధ్యక్షులు విశ్వేశ్వరరావు, కోడి కొండా సుజనా మిత్రా కో ఆర్డినేటర్లు పరామర్శించిన వారిలో ఉన్నారు.

దేశ సమైక్యతను రక్షించుకుందాం

- సమైక్య సదస్సుల్లో సిపిఎం, ప్రజాసంఘాల నాయకులు

పామర్రులోమాట్లాడుతున్న వై.నరసింహారావు

గుడివాడలో మాట్లాడుతున్న ఎం.హరిబాబు

యలనమలకుదురులో..

ప్రజాశక్తి-పామర్రు : ఉగ్రవాదాన్ని దేశ ప్రజలందరూ వ్యతిరేకించాలని కృష్ణాజిల్లా సిపిఎం కార్యదర్శి వై. నరసింహారావు అన్నారు. ఉగ్రవాద వ్యతిరేక పోరాటమా! అమెరికాకు లొంగు బాటా!. అనే అంశంపై నియోజకవర్గ స్థాయి సమైక్యత సదస్సు పామర్రు సిపిఎం ఆఫీసులో సోమవారం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ యుద్ధం నేపథ్యంలో పాకిస్తాన్- ఇండియా మధ్య అమెరికా పెత్తనం ఏమాత్రం అంగీకరించాల్సిన అవసరం లేదన్నారు. ప్రపంచంలో ఉగ్రవాదానికి పునాది వేసిన అమెరికా ప్రస్తుత పరిస్థితుల్లో ప్రపంచ దేశాలపై పెత్తనం చెలాయించడం, ఆయుధాల వ్యాపారమే లక్ష్యంగా అమెరికా ముందుకు సాగుతుందని, దీనిని దేశ ప్రజలు గమనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు శీలం నారాయణ,ఒడుగు గంగాధర్ ప్రసాద్, ముళ్ళపూడివిల్సన్, ఇంటి రాజు,మద్దుల బసవయ్య, దునుకు రఘునాదరావు. కొల్లాబత్తుల సల్మాన్ రాజు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు :** దేశ సమగ్రత, సమైక్యత కోసం మతసామరస్యం కోసం దేశ ప్రజలందరూ కలిసిమెలిసి జీవిస్తూ ఉగ్రవాదంపై సమిష్టిగా పోరు జరపాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు వై. కేశవరావు అన్నారు. ఆదివారం యనమలకుదురులో జరిగిన సమైక్యత సదస్సులో ఆయన మాట్లాడుతూ కాశ్మీర్ పహల్గాంలో సామాన్య ప్రజలపై జరిగిన ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ ఆ ఘటనకు కారణమైన వారిని అరెస్టు చేయాలన్నారు. బెజవాడ బార్ అసోసియేషన్, కృష్ణాజిల్లా బార్ ఫెడరేషన్ అధ్యక్షులు ఏకే భాషా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలందరి సమైక్యత కోసం, అభివద్ధి కోసం కాకుండా కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలు చేస్తూ అధిక పన్నులు విధిస్తూ ప్రజలను పీల్చి పిప్పి చేస్తున్నాయని అన్నారు. సిపిఎం పెనమలూరు మండల కమిటీ కార్యదర్శి షేక్ ఖాసీం అధ్యక్షతవహించిన ఈకార్యక్ర మంలో సిపిఎం కంకిపాడు మండల కార్యదర్శి తాడంకి నరేష్ ,రిటైర్డ్ ఆర్ అండ్ బి ఎంప్లాయి శేషు, నమలూరు మండల మహిళా సంఘం కార్యదర్శి పాతాళ లక్ష్మి, వలిబి, సిపిఎం మండల నాయకులు షేక్ మస్తాన్ వలి పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** గుడివాడ లోని సిపిఎం కార్యాలయంలో సమైక్యత సదస్సు సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు శివనాగమల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు మాట్లాడుతూ పహాల్గాం దుర్ఘటనకు మతం రంగు పులమటం దుర్మార్గమన్నారు. ఈ సమవేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి, ఐద్వా కష్ణాజిల్లా ఉపాధ్యక్షురాలు పి.రజని, సిపిఎం పార్టీ సభ్యులు లంకా సురేంద్ర, తాజుద్దీన్, లౌకిక వాదులు పాల్గొన్నారు.

సబ్సిడీపై వరి విత్తనాలు

విత్తనాలు అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-ఉంగుటూరు : మండల కేంద్రంలోని రైతు సేవా కేంద్రం వద్ద కేటియు 1318 రకం వరి విత్తనాలు సబ్సిడీకి అందు బాటులో ఉన్నా యని మండల వ్యవసాయ శాఖ అధికారి వి విఎస్ఆర్ఎస్ హరీష్ కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని పొట్టిపాడు గ్రామంలో సబ్సిడీపై పచ్చి రొట్ట విత్తనాలను రైతులకు 50 రూపాయలకు సబ్సిడీ కి అందించారు. ఈ సందర్భంగా హరీష్ కుమార్ మాట్లాడుతూ కెటియు 1318 రకం వరి విత్తనాలు కిలో ఐదు రూపాయలకి సబ్సిడీపై అందుబాటులో ఉన్నాయని, రైతులను ముందస్తుగా ఖరీఫ్ కి సన్నద్ధం చేయడానికి విత్తనాలను అందుబాటులో ఉంచామని అన్నారు.. పచ్చి రొట్టకు సంభందించిన జనుము విత్తనాలను మండల కేంద్రంలోని కార్యాలయం వద్ద అందుబాటులో ఉన్నాయని వీటిని రూ.50 సబ్సిడీతో అందిస్తున్నామని రైతులు వినియోగించుకోవాలని కోరారు. అన్నదాత సుఖీభవ పధకం అర్హుల ఎంపిక పూర్తి అయ్యింది అని వీటికి సంబందించిన అంశాలపై రైతులకు ఏ విధమైన సందేహాలు ఉన్నా కార్యాలయానికి వచ్చి నివృత్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

ఒకటి నుంచి రేషన్ షాపుల్లోనే బియ్యం పంపిణీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : జూన్ 1వ తేదీ నుండి తెల్లరేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులు రేషన్ దుకాణాల్లో రేషన్ బియ్యాన్ని, నిత్యవసర సరుకులను తీసుకోవాలని మండల తాసిల్దార్ బి లోకరాజు కోరారు. ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో ఆటోలలో మైక్ ప్రచారాన్ని సోమవారం ప్రారంభించారు. గతంలో ఇంటి వద్దకే నిత్యవసర సరుకులు పంపిణీ జరిగేదని కూటమి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆ విధానాన్ని రద్దుచేసి పాత పద్ధతిలోనే రేషన్ దుకాణాల వద్ద నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున లబ్ధిదారులు తమ సమీపంలోని రేషన్ దుకాణంలో నిత్యవసర సరుకులు ప్రతినెల 1వ తేదీ నుండి నిర్వహించు పంపిణీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రోడ్డుకిరువైపులా ముళ్లపొదలు

- వాహనాలు కనిపించక ఇబ్బందులు

రోడ్డుకిరువైపులా పెరిగిన ముళ్లపొదలు

ప్రజాశక్తి-నందివాడ : మండలంలోని కుదరవల్లి గ్రామం నుండి ఏలూరు వెళ్లే ప్రధాన రహదారికి ఇరు వైపులా ముళ్ళచెట్లు, ముళ్ళపొదలు పెరిగిపోయాయి.ఏపుగా పెరిగిన ముళ్ల చెట్లతో ఎదరుగా వస్తున్న వాహనాలు కనిపించక వాహనదారులు ప్రమాదాలకు గురిఅయ్యే అవకాశం ఉందని గ్రామస్తులు అంటున్నారు. రాత్రి సమయాల్లో మరింత ఇబ్బందికరంగా ఉందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఆర్అండ్‌బి అధికారులు దష్టిసారించి రోడ్డుకు ఇరువైపులా ప్రమాద భరితంగా పెరిగిపోతున్న ముళ్ళ చెట్లను తొలగించాలని వాహన దారులు కోరతున్నారు.

పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులుగా మాధవేంద్రరావు

ప్రజాశక్తి- మచిలీపట్నం అర్బన్ : రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల సంఘం ఎన్నికలలో భాగంగా జరిగిన మచిలీపట్నం డివిజన్ పంచాయతీ కార్యదర్శిల సంఘం అధ్యక్షులుగా పివి మాధవేంద్రరావు, జాయింట్ సెక్రటరీగా కే రామ కోటేశ్వరరావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మచిలీ పట్నంలో డివిజన్ పంచాయతీ కార్యదర్శుల సంఘం ఎన్నికలు నిర్వహించగా,డివిజన్ పంచాయతీ అధికారి సీతారామయ్య ఎన్నికల అధికారిగా వ్యవహరించారు.చల్లపల్లి పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న పీవీ మాధవేంద్రరావు అధ్యక్షులుగా, మెరకనపల్లి పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తున్న కే రామ కోటేశ్వర రావు జాయింట్ సెక్రెటరీ గా, కార్యవర్గ సభ్యులుగా మోహనకష్ణ తో పాటు 17 మంది కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి తెలిపారు. రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల సంఘం ప్రతినిధి జీటీవీ రమణ, జిల్లా ట్రెజరర్ ఏఎస్ఆర్ కోటేశ్వరరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు కాగిత కొండ (జేమ్స్) ఆద్వర్యంలో సోమవారం జిల్లా సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ కు వినతి పత్రం అందజేశారు. ఒంటరిగా రేషన్ షాప్స్ డీలర్ల కు నిర్వహిస్తున్న వారికి అదనంగా నామినీ సౌకర్యం కల్పించాలని, 6 ఏ కేసు నమోదు అయిన రేషన్ డీలర్ల కు అపరాధ రుసుముతో షాపులు తాత్కాలికంగా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.దీర్ఘ కాలికంగా పెండింగ్ ఉన్న మధ్యాహ్నన భోజన పథకం అంగన్వాడీ కేంద్రాలకు పంపిణీ చేసిన సరుకుల తాలుకు రవాణా చార్జీలు డీలర్లకు వెంటనే చెల్లించే చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం జాయింట్ కలక్టర్ మాట్లాడుతూ జూన్ 1వ తారీకు నుండి ప్రారంభమయ్యే ప్రజాపంపిణీ విజయవంతం చేయాలని, అలాగే వద్ధులకు ,వికలాంగులకు ఇంటి వద్దకు పంపిణీ చేసేలా డీలర్లు చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే గతంలో కంటే ప్రజా పంపిణీ శాతం పెరగాలని రేషన్ సూచించారు.ఈ కార్యక్రమాల్లో కషా జిల్లా సంఘం అధ్యక్షులు యనమల లలిత,మచిలీపట్నం సంఘం అధ్యక్షులు యార్లగడ్డ శ్రీను, కత్తివెన్ను మండలం అధ్యక్షులు పుప్పాల సుబ్రహ్మణ్యం, ఉంగుటూరు సంఘం అధ్యక్షులు బొబ్బిలి నవీన్, పెనమలూరు సంఘం అధ్యక్షులు సుధాకర్, పలువురు డీలర్లు ఉన్నారు.

నాణ్యమైన విద్యకు కేరాఫ్ అడ్రస్ 'మారుతీ కాలేజ్'

- ఇంటర్ ఫలితాల్లో కోడూరు మండలంలోనే ప్రథమ స్థానం
- ఆటలలో ప్రతిభగల విద్యార్థులకు తోడ్పాటు
- ప్రిన్సిపల్ జెవిఎస్ఎస్ మూర్తి

ప్రజాశక్తి-కోడూరు : ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ విద్యారంగంలో 20 సంవత్సరాల బోధన అనుభవం కలిగిన ఫిజిక్స్ మూర్తి సారధ్యంలో ఎంతో అనుభవజ్ఞులైన అధ్యాపకుల మెరుగైన విద్యా ప్రమాణాలను కోడూరులోని మారుతి జూనియర్, డిగ్రీ కాలేజ్ అందిస్తోంది. ఈ సందర్భంగా కాలేజ్ ప్రిన్సిపల్ జె.వి.ఎస్.ఎస్ మూర్తి మాట్లాడుతూ సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలను అందిస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల ఆధార అభిమానాలు పొందుతున్నట్లు తెలిపారు. ఈ ఏడాది ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ గ్రూపులో 1000 మార్కులకు గాను 976 మార్కులు బెల్లంకొండ నాగలక్ష్మి, కడవకొల్లు లిఖిత కోడూరు మండలంలో ప్రథమ స్థానం సాధించారని అన్నారు.అలాగే పోలాబత్తిన నిఖిల్ 968 మార్కులతో కోడూరు మండలం ద్వితీయ స్థానం సాధించారని, సిఈసి గ్రూప్ నందు 1000 మార్కులకు గాను 944 మార్కులతో కొండవీటి గణేష్ కోడూరు మండలంలో ప్రథమ స్థానం, అలాగేసజ్జ రాజేష్ 929 మార్కులతో కోడూరు మండలంలో ద్వితీయ స్థానం సాధించారన్నారు. అలాగే ఈ ఏడాది ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూపు నందు 470 మార్కులకు గాను 456 మార్కులు తాత శివమణి, అద్దంకి సాయికుమార్ సాధించి కోడూరు మండలం లో ప్రథమ స్థానం సాధించారన్నారు. కొక్కిలిగడ్డ మౌనిక 450 మార్కులతో కోడూరు మండలం ద్వితీయ స్థానం సాధించిందన్నారు. మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూప్‌లో పరీక్షకు హాజరైన 41 మందిలో 20 మంది 400 మార్కులకు పైగా మార్కులు సాధించారని, ఎంసెట్ లాంగ్ టర్మ్ మరియు షార్ట్ టర్మ్ కోచింగ్ తీసుకుని ఎంతోమంది విద్యార్థులు మంచి ఇంజనీరింగ్ కళాశాలలో సీట్లు సాధించారన్నారు. ఉత్తీర్ణతలో 90.5 శాతం ఉత్తీర్ణత సాధించిన ఏకైక కళాశాల మారుతి కళాశాల మాత్రమే అని అన్నారు. విద్యార్థులలో మానసిక వికాసం పెంచ డానికి ప్రతి సంవత్సరం విహారయాత్ర పేరుతో కొత్త ప్రదేశాలను చూపించి ఎప్పటికప్పుడు విద్యార్థులు కొత్త విషయాలను తెలుసుకోవడానికి పూర్తి తోడ్పాటునందిస్తున్నట్లు తెలిపారు. గేమ్స్, సాంస్కతిక కార్యక్రమాలలో ప్రతిభగల విద్యార్థులను గుర్తించి వారి ఎదుగుదలకు తోడ్పాటున అందిస్తున్నామని అన్నారు.

మహిళలకు కేన్సర్ పరీక్షలు

శిబిరం ప్రారంభిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - నాగాయలంక : అవనిగడ్డ నియోజకవర్గం ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా నాగాయలంక పంచాయతీ ఆఫీస్ ప్రాంగణంలో 45 సంవత్సరాల దాటిన మహిళలకు క్యాన్సర్ అవగాహన ముందస్తు నిర్ధారణ పరీక్షలు మణిపాల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో వైద్యులు చేశారు.ఈ కార్యక్రమంలో ఎ ఎంసీ మాజీ ఛైర్మన్ మండవ బాలవర్ధిరావు ప్రారంభించగా ఎస్ఐ కె.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.అదే ప్రాంగణంలో మండల రెడ్ క్రాస్ అధ్యక్షులు భోగాది శివ విష్ణువర్ధన్ అధ్యక్షతన నాగాయలంక రెడ్ క్రాస్ సొసైటీ సబ్ బ్రాంచ్ ఆధ్వర్యంలో జరిగిన రక్త దాన శిబిరం 50 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మండలి ఉదయ భాస్కర్, ముమ్మారెడ్డి శ్రీనివాసరావు,భవిరి శంకరనాథ్, తలశిల రఘుశేఖర్ పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

తనిఖీల్లో పాల్గొన్న ఎస్ఐ రాజు, పోలీసులు

ప్రజాశక్తి - కంచికచర్ల : వాహనదారులు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని స్థానిక ఎస్ఐ బి.రాజు హెచ్చరించారు. సోమవారం కంచికచర్లలోని పలు సెంటర్ల వద్ద సోమవారం వాహనాలను విస్తృతంగా తనిఖీ చేశారు. ముఖ్యంగా ట్రాక్టర్ల వాహన డ్రైవర్లు, లౌడ్ స్పీకర్‌తో ప్రయాణిస్తున్న వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. నిత్యం రోడ్డు ప్రమాదాలు జరిగి అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నా డ్రైవర్ల తీరు మారడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఆటోల డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోకుండా ఉండాలని సూచించారు. ద్విచక్ర వాహనాలపై వాహనదారులు ప్రయాణించేటప్పుడు హెల్మెట్, వాహనానికి సంబంధించిన సరైన పత్రాలు కలిగి ఉండాలని, వాహనదారులు త్రిబుల్ రైడింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మైనర్లకు వాహనాలిస్తే వాహనదారులపై చర్యలు తీసుకుని వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

యోగాతో మనసుకు ఏకాగ్రత

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : మనసులోని ఆలోచనలను నియంత్రించి ఏకాగ్రత వైపు నడిపించే సాధనమే యోగా అని శాంతివన్ యోగ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రముఖ యోగ గురువు లంకె జనార్ధన్ పేర్కొన్నారు. జూన్ 21న అంతర్జాతీయ 11వ యోగా దినోత్సవం యోగోత్సవ్ కార్యక్రమంలో భాగంగా కొండపల్లి మునిసిపాలిటీ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద సోమవారం సచివాలయ సిబ్బందికి మాస్టర్ ట్రైనింగ్ క్లాస్ నిర్వహించారు. యోగా గురువు లంకె జనార్ధన్ సూక్ష్మ వ్యాయామాలు, ఆసనాలు, ప్రాణాయామం, ధ్యానం నేర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా సాధనతో జీవితంలో వేసే ప్రతి అడుగు ముందడుగుగా మారుతుందని చెప్పారు. రోగ నివారణకు, ఆరోగ్య నిర్వహణకు, అనేక రకాల సమస్యలను నివారించడంలో యోగా పని చేస్తుందని తెలిపారు. సాంప్రదాయ ఆధ్యాత్మిక క్రమశిక్షణకు యోగా ఒక శాస్త్రీయమైన పద్ధతిగా పేర్కొన్నారు. మనసు శరీరాలను సమన్వయం చేసి ఆరోగ్య సముపార్జనకు యోగా దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మునిసిపాలిటీ కమిషనర్ రమ్య కీర్తన, రెవెన్యూ ఆఫీసర్ రామకృష్ణ, యోగా టీచర్స్ ఎ.శ్రీనివాసరావు, లంకె లక్ష్మి, నాగినేని కృష్ణవేణి, ఎన్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌టిటిపిఎస్ ఉద్యోగులకు వైద్య పరీక్షలు

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : డాక్టర్ ఎన్‌టిటిపిఎస్ ఉద్యోగులకు వృత్తి పరంగా వచ్చే ఆరోగ్య సమస్యలపై వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ ఎన్‌టిటిపిఎస్ సమావేశ మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని డాక్టర్ ఎన్‌టిటిపిఎస్ చీఫ్ ఇంజనీర్, ఒఅండ్ఎంపి. శివ రామాంజనేయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు వృత్తిపరంగా కొన్ని ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందన్నారు. సంస్థలో ప్రతి సంవత్సరం ఈ వృత్తి పర వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఉద్యోగి ఈ వైద్య పరీక్షలు చేయించుకోవాలని, దానివలన ఏమైనా సమస్యలుంటే ముందస్తుగా తెలుసుకోవచ్చని అన్నారు. వాటి నివారణకు చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమ సంధాన కర్తగా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సేఫ్టీ, యమ్. నాగబాబు వ్యవహరించారు. పర్యవేక్షక ఇంజనీర్లు, కె. నాగేశ్వర రావు, డిప్యూటీ సెక్రటరీ, పి. శ్రీదేవి, డిప్యూటీ సివిల్ సర్జన్ ఎ.ఎల్.ఎం సుభాషిణి, యశోద హాస్పిటల్ డాక్టర్స్ శ్రీకాంత్, ఉదయ్, సాత్విక్, సాయిరాం రెడ్డి, యశోద హాస్పిటల్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఆర్. శ్రీహర్ష తదితరులు పాల్గొన్నారు.

వృత్తి నైపుణ్యానికి పరిశోధన కీలకం

మాట్లాడుతున్న డాక్టర్ రాంభట్ల పార్వతీశ్వర శర్మ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : నిరంతర అధ్యయనం, పరిశోధన ద్వారా భాషోపాధ్యాయులు తమ వృత్తి నైపుణ్యాలను వృద్ధి చేసుకోవచ్చని ప్రముఖ సాహితీవేత్త, 'ఔచిత్యమ్' పత్రిక ప్రధాన సంపాదకులు డాక్టర్ రాంభట్ల పార్వతీశ్వర శర్మ అన్నారు. కె.బి.ఎన్.కళాశాల రీసెర్చ్ సెల్, తెలుగు విభాగం సంయుక్త ఆధ్వర్యంలో భాషోపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం (ఫ్యాకల్టీ డవలప్మెంట్ ప్రోగ్రాం) సోమవారం జరిగింది. ఈ సందర్భంగా పార్వతీశర్మ మాట్లాడుతూ పరిశోధన పత్ర రచనకు విస్తృతంగా అధ్యయనం చేయాలన్నారు. పరిశోధనాంశం ఎంపిక, పరిశోధన విధానాలు, పద్ధతులు, సమాచార సేకరణ, పత్ర రచన తదితర అంశాలు మొదలు పూర్తి పరిశోధన పత్ర రచన చేయటం వరకు ప్రతి అంశాన్ని ఉదాహరణ పూర్వకంగా వివరించారు. అధునాతన సాంకేతిక విధానాలను భాషా పరిశోధనకు, పరిశోధన పత్ర రచనకు అన్వయించే విధానాన్ని వివరించారు. ఈ టూల్స్ వాడకం ద్వారా ఆధార గణన, మూలగ్రంథాల సేకరణ, విశ్లేషణ సామర్థ్యం పెరుగుతుందని చెప్పారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి, హిందూ హైస్కూల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ కె.రామకృష్ణ, పి.ఎల్.రమేష్, డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి - వీరులపాడు : మండలంలో కొణతాలపల్లి, దాచవరం, చౌటపల్లి, జయంతి గ్రామాలను కలుపుకుంటూ 5.50 కోట్లతో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. మండల టిడిపి అధ్యక్షుడు కోండ్ర గంట్ల శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణం పూర్తయితే రైతులకు వ్యవసాయ సరుకులు, ధాన్యం మొదలగు వాటి రవాణాకు సౌకర్యంగా ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఎరుపాలెం రైల్వేస్టేషన్ వెళ్లడానికి కిలోమీటర్లు తగ్గి సమయం ఆదావుతుందని అన్నారు. ఈ రోడ్డు నిర్మాణం 8 కిలోమీటర్ల వరకు చేపడుతున్నట్లు తెలిపారు. గురజాల అజయ్ కుమార్, భారత రెడ్డి, పలువురు రోడ్డు పనులు పర్యవేక్షిస్తున్నట్లు శ్రీనివాస్ కుమార్ తెలిపారు.

హైస్కూల్ అభివృద్ధికి సహకరించాలి

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు మండలం, గానుగపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతన భవన నిర్మాణం పూర్తయినందున ఈ విద్యా సంవత్సరం నుండి తరగతులు నిర్వహించడానికి అనుమతి మంజూరు చేయాలని గ్రామస్తులు ఉపాధ్యాయులతో కలిసి సోమవారం ఎంపిడిఒ రవి బాబుకు వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోనే తరగతులు నిర్వహించబడుతున్నాయని తెలిపారు. దాతలు ఇచ్చిన స్థలంలో నూతన భవన నిర్మాణం పూర్తయిందని, ప్రాథమిక పాఠశాల ఆదర్శ ప్రాథమిక పాఠశాలగా మారినందున తరగతులను నూతన భవనంలో నిర్వహించడానికి అనుమతులు మంజూరు చేయాలని కోరారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : 1999 - 2000 సంవత్సరం పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో 'సిల్వర్ జూబ్లీ' ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా గతంలో చదువుకున్న రోజులను, చిన్ననాటి మధుర జ్ఞాపకాలను, గుర్తుచేసుకొంటూ అలనాటి పూర్వ విద్యార్థులు ఆటపాటలతో ఎంతగానో ఆ మధురానుభూతులు నెమరు వేసుకుంటూ ఒక్కసారి ఆ చిన్ననాటి జ్ఞాపకాలు అన్నిటిని గుర్తుచేసుకొన్నారు. సహకరించిన చిన్ననాటి మిత్రులకు కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

దోమలు బాబోయ్ దోమలు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : ఇటీవల కాలంలో కురుస్తున్న వర్షాలకు వాతావరణంలో మార్పులు వచ్చాయి. వర్షాల కారణంగా మురుగు నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో, డ్రైనేజీల్లో దోమలు విపరీతంగా పెరిగాయి.. దీంతో ప్రజలు దోమలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత కొంతకాలంగా దోమల నివారణకు అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి వెంటనే దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని, దోమల నివారణ మందు స్ప్రేచేయించాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఆర్‌డిఒ బాలకృష్ణ

నందిగామలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఏర్పాటు చేశారు. ఆర్‌డిఒ కె.బాలకృష్ణ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. రెవిన్యూ డిపార్ట్‌మెంట్ -2, సర్వే డిపార్ట్‌మెంట్ -3, పంచాయతీ రాజ్ డిపార్ట్‌మెంట్ -1, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ -1, పోలీస్ డిపార్ట్‌మెంట్ -3, మున్సిపాలిటీ -2, మొత్తం అర్జీలు 12 వచ్చినట్లు ఆర్‌డిఒ తెలిపారు. సదరు అర్జీలను సంబంధిత అధికారులు సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

బెల్లం ఊట ధ్వంసం

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని విస్సన్న పేట మండలం, కొర్రా తండాలో 50 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి సంబంధిత వ్యక్తి నాగేశ్వరరావును అదుపులోకి తీసుకుని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సిబ్బంది తెలిపారు. అతన్ని స్థానిక కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించగా నుజివీడు సబ్- జైలుకు తరలించినట్లు చెప్పారు. తిరువూరులో రాజుపేటకు చెందిన తోట హరీష్, ముప్పా సాంబశివరావు అక్రమంగా విక్రయిస్తున్న 26 మద్యం సీసాలతో వారిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశామని తెలిపారు.

హరికృష్ణపై దాడికి ఖండనగా నిరసన

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : బిసి సెల్ ఆధ్వర్యంలో ఆదివారం ఇబ్రహీంపట్నం గాంధీ బొమ్మ సెంటర్‌లో నిరసన చేపట్టారు. పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం తంగెడ గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్త హరికృష్ణపై దాచేపల్లి పోలీసులు చేసిన దుర్మార్గం రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీని సూచిస్తోందన్నారు. ఇది ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడం చట్టాన్ని, న్యాయాన్ని బేఖాతరు చేయడం అన్నారు. హరికృష్ణకు న్యాయం జరిగేంత వరకూ వైసిపి హరికృష్ణకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి బిసి నాయకులు, బిసి మహిళా నాయకులు, నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బీచ్ ఉత్సవాలకు పకడ్బందీగా టెండర్ల ప్రక్రియ

- కలెక్టర్ డికె బాలాజీ

మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : మంగినపూడి బీచ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు టెండర్ల ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి సంబంధిత అధికారులతో మంగినపూడి బీచ్ ఉత్సవాల ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే జూన్ నెల మొదటి వారంలో జరగనున్న మంగినపూడి బీచ్ ఉత్సవాలను కట్టుదిట్టంగా నిర్వహించాల్సి ఉందన్నారు. ఇందులో భాగంగా వివిధ ప్రదర్శనశాలలు, వంటశాలలు, బీచ్ కబడి, కయాకింగ్, పోటీల నిర్వహణ, పిల్లల వినోద క్రీడలు, మంచినీరు, మరుగుదొడ్లు, వేదికలు, విద్యుత్ దీపాలు అలంకరణ, సాహస క్రీడలు, గ్యాలరీలు తదితర ఏర్పాట్లు చేయాల్సి ఉందన్నారు. వీటన్నిటిని ఏర్పాటు చేయుటకు వీలుగా టెండర్లు పిలవాల్సి ఉందన్నారు. పర్యాటక శాఖ, బ్రేవరేజెస్ కార్పొరేషన్ సమకూర్చే నిధులతో టెండర్లను ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలన్నారు.ఇందుకోసం సంయుక్త కలెక్టర్ అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేస్తున్నామని అందులో మెప్మా, రహదారులు భవనాలు, పంచాయతీరాజ్, మున్సిపల్ కమిషనర్ విద్యుత్ శాఖ అధికారులు సభ్యులుగా ఉంటారన్నారు.ఆ కమిటీ బీచ్ లో ఏర్పాటు చేయవలసినా వసతులకు సంబంధించి ధరలు నిర్ధారించి త్వరితగతిన టెండర్లు పిలవాలన్నారు. బీచ్ ఉత్సవాలలో చేస్తున్న ఏర్పాట్లకు సంబంధించి ఖర్చు కాగల అంచనా వివరాలను పొందుపరుస్తూ పర్యాటక శాఖకు, బ్రేవరేజెస్ కార్పొరేషన్ కు పంపుటకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు.ఈ సమావేశంలో డిఆర్ఓ చంద్రశేఖర రావు, మెప్మా పీడీ సాయిబాబు, పంచాయతీరాజ్ ఎస్ ఇ రమణ రావు, రహదారులు భవనాల శాఖ ఈఈ లోకేష్, మునిసిపల్ కమిషనర్ బాపిరాజు తదితర అధికారులు పాల్గొన్నారు.

తాయారుకు ఘన నివాళి

ప్రజాశక్తి- మచిలీపట్నం అర్బన్ : ప్రజా సమస్యల పరిష్కారంలో మహిళలను చైతన్యపరిచి, మహిళల హక్కుల సాధన కోసం సాగించిన పోరాటాలలో చురుగ్గా పాల్గొని, విశేష సేవలు అందించిన తాయారు ను నేటి తరం మహిళ ప్రతినిధులు ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందని సిపిఎం జిల్లా కమిటీ కార్యదర్శి వై నరసింహారావు అన్నారు. సోమవారం గొడుగుపేట మహాత్మ జ్యోతిబాపూలే విజ్ఞాన కేంద్రంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం సిపిఎం కమిటీ ఆధ్వర్యంలో సంస్మరణ సభ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఐద్వా నగర కమిటీ అధ్యక్షురాలు సిహెచ్ విజయలక్ష్మి, కార్యదర్శి కొడాలి సుజాత, సిపిఎం నగర కార్యదర్శి బూర సుబ్రమణ్యం, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మర్రాపు పోలినాయుడు, సిఐటియూ మండల కార్యదర్శి చిరువోలు జయరావు, ఎల్ఐసి రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు టి చంద్ర పాల్, సీనియర్ నాయకులు ఎస్ ధనుంజయరావు, కొడాలి శర్మ పాల్గొన్నారు

పథకాల అమల్లో ఉద్యోగుల కృషి ప్రశంసనీయం : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లా కలక్టర్ డికె బాలాజీని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కష్ణా జిల్లా నూతన కమిటీ కార్యవర్గ సభ్యులు సోమవారం మర్యాద పూర్వకంగా కలసి పూల మొక్కను అందించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పి. రాము , జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్ తో కలిసి పని చేయడానికి తమ సంఘం సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవడంలో ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమని, ఈ దిశగా తమ వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తామని హామీ ఇచ్చారు. ఉద్యోగుల ఆకాంక్షలు, సమస్యలను ఎప్పటికప్పుడు జిల్లా యంత్రాంగం దష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. . ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరడంలో ఉద్యోగుల కషి ప్రశంసనీయమన్నారు. .కలక్టర్ ని కలసిన వారిలో కష్ణా జిల్లా సహాధ్యక్షులు జి.శ్రీనివాస్ , ఉపాధ్యక్షులు లోకేశ్వరరావు, సత్యనారాయణ, హుస్సేన్ జి. రామకష్ణ, కోశాధికారి సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి : ఎంఎల్ఎ

యూనిట్‌ను ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ వర్ల కుమార్ రాజా

ప్రజాశక్తి-మొవ్వ : కూటమి ప్రభుత్వం వైద్యం, విద్యపై ప్రత్యేక దష్టి సారించిందని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. పామర్రు నియోజకవర్గం లోని మొవ్వ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో 50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్‌ను సోమవారం ప్రారంభించి మాట్లాడారు. ఈ బ్లాక్ ప్రారంభించడం వల్ల వైద్య పరీక్షలకు దూరప్రాంతాలైన మచిలీపట్నం ఉయ్యూరు విజయవాడ లలోని హాస్పిటల్స్ కి వెళ్లాల్సిన పని ఉండదని అన్నారు. ఈ లేబరేటరీ నిర్మించడానికి స్థలాన్ని అందించిన మాజీ మునసబు మండవ శవాసుదేవరావును అభినందించారు. అలాగే మండలంలో నిర్వహిస్తున్న పల్లెనిద్ర, పల్లెబాట సత్ఫలితాలను ఇస్తోందని ఆ సమయంలో అధికారులతో సమావేశమై గ్రామంలో వచ్చిన సమస్యలను సమస్యలు పరిష్కారానికి సైతం చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తూము పూర్ణచంద్రరావు, ఎంపీపీ కొండేటి ఇందిర, జడ్పిటిసి రాజులపాటి పార్వతి, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు వేమూరి పరిశుద్ధ రాజు, ఏఎంసీ చైర్మన్ దోనేపూడి శివరామయ్య పాల్గొన్నారు.

రైతులు ఆధార్ వివరాలు సవరించుకోవాలి : తహసీల్దార్

మాట్లాడుతున్న తహసీల్దార్

ప్రజాశక్తి-ఘంటసాల : అన్నదాత సుఖీభవ – పిఎం కిసాన్ పథకం లబ్దిదారుల వివ రాల పరిశీలనలో భాగంగా 1244 మంది రైతులు ఆధార్ వివరాలు సవరిం చుకోవాలని తహసీల్దార్ బి.విజయ ప్రసాద్ తెలిపారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్, పంట సాగు హక్కు పత్రాల జారీపై వీఆర్వోలు, వీఆర్ఏలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఆధార్ వివరాలు సవరించుకోవాల్సిన రైతులు వెంటనే సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారిని సంప్రదించి తగు వాస్తవ వివరాలను తాలుకా సమాచారం అందజేసి ఆన్ లైన్ లో సరి చేసుకోవాలన్నారు. తద్వారా అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ పథకం తాలూకా లబ్ది అందేలా తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఆధార్ వివరాలు సవరించుకోవాల్సిన రైతుల వివరాలు ఆయా రైతు సేవా కేంద్రాల నోటీసు బోర్డులలో ప్రదర్శిస్తామన్నారు. పంట సాగుదారు హక్కు పత్రాలను సాగు చేసే ప్రతీ రైతుకు అందజేయటం జరుగుతుందని (రైతులు) కౌలుదారులు ఈ అవకాశం వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి కె.మురళీకష్ణ, రీ సర్వే డిటి శ్రీనివాసరావు. వీఆర్వోలు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

పంట రుణాలు మంజూరు

ప్రజాశక్తి-పమిడిముక్కల : రైతులకు మంజూరు చేసిన 52 కోట్ల రుణాల్లో 40 కోట్ల 13 లక్షల రూపాయలు వసూలు చేసినట్లు వీరంకిలాకులోని కృష్ణా కోపరేటివ్ బ్యాంక్ మేనేజర్ ఉదయ్ అన్నారు. సోమవారం ఆయన మాట్లా డుతూ మండలంలోని అగ్నిపర్రు, హనుమంతపురం, మేడూరు కోఆపరేటివ్ బ్యాంకుల్లో కూడా రైతులకు రుణాలు ఇస్తున్నట్లు తెలిపారు. విదేశీ విద్యకు, రైతుల పంటలకు రుణాలకు కూడా ఇస్తున్నట్లు వివరించారు. సూపర్‌వైజర్ సీతారామశర్మ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వేసవి విజ్ఞాన శిబిరాలు

గుడ్లవల్లేరు మండలంలో...

ప్రజాశక్తి-ఉయ్యూరు : వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించడం చిన్ననాటి నుండి అలవరుచుకోవాలని రిసోర్స్ పర్సన్ కోరాడ శ్రీలక్ష్మి అన్నారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో జరుగుతున్న వేసవి శిక్షణ శిభిరంలో భాగంగా సోమవారం విద్యార్థులకు ఆరోగ్యఇతర అంశాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా కథలు పుస్తకాలు చదివించి అందులో నీతిని వివరించారు. యోగా వల్ల ప్రయోజనాలు తెలియజేసి విద్యార్థులతో యోగాభ్యాసన నేర్పారు. తదుపరి ఆటలు ఆడించి, ఆటల వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు. గ్రం థాలయ అధికారి బి.రమణి, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండల కేంద్రమైన గుడ్లవల్లేరు గ్రేట్ 2 శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థులతో నీతి కథలు చదివించారు. సెల్ఫోన్ గేమ్స్ కు విద్యార్థులు బానిసలు కాకుండా పుస్తక పఠనం అలవాటు చేసుకుని మంచి విజ్ఞానం పెంపొందించుకోవాలని గ్రంథాలయ అధికారిని టి వాణి తెలిపారు. అనంతరం రంగుల పేపర్ తో పువ్వులు తయారు చేయించారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-ఘంటసాల : తాగునీటి సమస్య పరిష్కారానికి కషి చేస్తున్నట్లు జడ్పిటిసి సభ్యులు తుమ్మల మురళీకృష్ణ పేర్కొన్నారు. సోమ వారం ఘంట సాల మండల పరిధిలోని చిన్నకల్లేపల్లి హరిజనవాడలో 15వ ఆర్థిక సంఘం నిధులు రెండు లక్షలతో మంచినీటి సరఫరా బోరు డైరెక్ట్ పంపింగ్ చేయుటకు శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుత్తికొండ రామారావు, వైసిపి నాయకులు వేమూరి ప్రవీణ్, పంచాయతీ కార్యదర్శి అబ్దుల్ నయీమ్, గ్రామస్తులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

చిన్నారులకు నూతన వస్త్రాలు పంపిణీ

చిన్నారులకు నూతన వస్త్రాలు పంపిణీ దృశ్యం

ప్రజాశక్తి ఘంటసాల : ఘంటసాల మండల పరిధిలోని శ్రీకాకుళం గ్రామంలో అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పుట్టినరోజు వేడుకలు టీడీపీ నేత తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా) ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద సోమవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. తొలుత పార్టీ కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరీ బాబు, సీనియర్ నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్ లు కేక్ కట్ చేశారు. అనంతరం 20 మంది చిన్నారులకు నూతన వస్త్రాలను బహూకరించారు. శ్రీకాకుళం గ్రామానికి చెందిన వర్షిణి, భరతిలకు టీడీపీ నేత తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా) సహకారంతో 3 వేలు నగదు, ఉప సర్పంచ్ శీలం శ్రీనివాస్ సహకారంతో స్కూల్ మెటీరియల్ పంపిణీ చేశారు. గ్రామ జనసేన పార్టీ అధ్యక్షుడు కొండవీటి నాని సహకారంతో నిరుపేద కుటుంబానికి నూతన వస్త్రాలు పంపిణీ చేశారు.మాజీ పి ఏ సి ఎస్ అధ్యక్షులు అత్తలూరి గోపిచంద్, సర్పంచ్ ముప్పనేని రవిప్రసాద్, పాపవినాశనం టీడీపీ నేత కుంపటి చిట్టిబాబు, శ్రీకాకుళం ఉప సర్పంచ్ శీలం శ్రీనివాస్, గ్రామ టీడీపీ అధ్యక్షుడు దాసం రామకష్ణ పాల్గొన్నారు.

పశువులకు టీకాలు

ప్రజాశక్తి-నందివాడ : పశువులకు వర్షాకాలంలో దొమ్మ వ్యాధి వచ్చే అవకాశం ఎక్కువ ఉండడం వల్ల పశుసంవర్ధక శాఖ అధికారులు ముందస్తు చర్యలు తీసుకున్నారు. నందివాడ మండలంలోని ప్రాంతీయ పశువైద్యశాలలో ఆ వ్యాధి నివారణ టీకా మందును సిద్ధంగా ఉంచారు. 5800 టీకా మందు డోసులను కేటాయించినట్లు పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ లతశ్రీ తెలిపారు. మండలంలో 318 ఆవులు, 5526 గేదెలకు ఈ టీకాలు వేస్తామన్నారు. ఒక పశువుకు ఒక టీకా (డోసు) మందు వేస్తామన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో ఉన్న గ్రామ పశుసంవర్ధక సహాయకుల ద్వారా రైతులకు సమాచారం చేరవేస్తామన్నారు. పశువులకు ఈ టీకాలు వేయించే విషయంలో రైతులు శ్రద్ధ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ వెటర్నరీ అధికారి మూర్తి, పశుపోషకులు ఎన్. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పండ్లు పంపిణీ చేస్తున్న దాతలు

వృద్ధులకు పండ్లు, దుప్పట్లు పంపిణీ

విజయవాడ రూరల్ : తన తల్లి జ్ఞాపకార్థం అమ్మ ఓల్డేజ్ హోమ్‌ను స్థాపించి వృద్ధులకు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని నిర్వాహకులు డి.రాంబాబు తెలిపారు. గుణదలలోని అమ్మ ఓల్డేజ్ హోమ్‌లో వృద్ధులకు పండ్లు, దుప్పట్లు నిర్వాహకులు డి.రాంబాబు చేతుల మీదుగా సోమవారం అందజేశారు. హోమ్‌లో పనిచేసే సిబ్బందికి పండ్లు, వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తల్లి 33వ సంవత్సరాల వయసులో మృతిచెందారని, ఆమె వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈ హోమ్‌లో ప్రతి సంవత్సరం అన్ని పండుగలు నిర్వహిస్తున్నామని చెప్పారు. తన కుటుంబ సభ్యులు ఈ సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం తనకు సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు కోళ్ల ప్రసాద్, కుమార్, ప్రసాద్, సుధీర్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలకు ఆరుగురు విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి - నందిగామ : 2025- 26 విద్యా సంవత్సరానికి గానూ సాంఘిక సంక్షేమ (డాక్టర్ బిఆర్ అంబేద్కర్) గురుకుల పాఠశాల వారు నిర్వహించిన 5వ తరగతి ప్రవేశ పరీక్షకు చందర్లపాడు మండలం ముప్పాళ్ళ ప్రాథమిక పాఠశాల నుండి ఆరుగురు విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిరుమామిళ్ల శివాజీ తెలిపారు. పరీక్షకు హాజరైన ఆరుగురు విద్యార్థులూ ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. మొదటి జాబితాలోనే విద్యార్థులు కోండ్రు శ్రీనిధి, అఖిల, ఉమారాణి, కుక్కల రేచల్ జెస్సి, ఉప్పెల్లి శ్రీలక్ష్మి, కొమ్ముకూరి అమ్ములు సీట్లు సాధించారని వారిని అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ తమ ఉపాధ్యాయులు అనంత శ్రీనివాసరావు, వాసిరెడ్డి విజయ కుమారి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పరీక్షలకు తమ పిల్లలను సంసిద్ధులను చేశారని అభినందించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

అన్నదానానికి విరాళం

ప్రజాశక్తి - వత్సవాయి : మండల కేంద్రమైన పెనుగంచిప్రోలులో వేం చేసియున్న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి అమ్మవారికి ఆలయంలో నిత్యాన్నదాన పథకానికి పల్నాడు జిల్లా నిడుమొక్కల గ్రామానికి చెందిన గడ్డిపాటి పద్మావతి కుటుంబ సభ్యులు రూ.15వేలు ఆలే ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ బెజవాడ శ్రీనివాసరావు చేతుల మీదుగా అందజేశారు. ఆలయ అధికారులు దాతలను అమ్మవారి శేష వస్త్రాలతో, ప్రసాదాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ బి.కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు కబ్జా కాకుండా చర్యలు తీసుకోవాలి

ఇన్‌చార్జి కమిషనర్‌కు సత్యబాబు వినతి

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ వన్‌టౌన్ కబేళా ప్రాంతంలో నగరపాలక సంస్థ రోడ్డు నిర్మాణ పనులకు అడ్డుపడి, విలువైన రోడ్డు స్థలాన్ని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్న వారి నుండి విలువైన స్థలాన్ని కాపాడి రోడ్డు నిర్మాణపు పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు కోరారు. ఈ మేరకు నగరపాలక సంస్థ ఇన్‌చార్జి కమిషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్‌కు పిజిఆర్‌ఎస్ కార్యక్రమంలో సత్యబాబు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సత్యబాబు మాట్లాడుతూ కబేళా ప్రాంతంలో విలువైన రోడ్డు స్థలాన్ని ఆక్రమించడానికి రోడ్డు నిర్మాణ పనులను అడ్డుకొని స్థానికులను ఇబ్బందికి గురి చేస్తున్న వారి విషయంలో ప్రభుత్వ అధికారులు స్పందించి, వెంటనే రోడ్డు నిర్మాణపు పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కొంతమంది రాజకీయ నాయకుల ముసుగులో నగరపాలక సంస్థకు చెందిన విలువైన స్థలాలను కబ్జాలు చేసి ఆక్రమించడం పరిపాటిగా మారిందని అన్నారు. కృష్ణలంక ప్రాంతంలో నేషనల్ హైవే రోడ్డు నిర్మాణం సందర్భంగా వారి మెటీరియల్ నిల్వ చేసుకొనేందుకు ఇచ్చిన కార్పొరేషన్ స్థలాన్ని కొందరు రాజకీయ పలుకుబడి ఉపయోగించి కబ్జా చేసి ఇంటి నిర్మాణం చేపట్టారన్నారు. సింగ్‌నగర్ డిస్నీల్యాండ్

స్థలంలోని విలువైన గడ్డిని గేదెల పెంపకం వ్యాపారి కోటేశ్వరరావు అనే వ్యక్తి దౌర్జన్యంగా తరలించుకుపోతూ, నగరపాలక సంస్థకు ఎలాంటి లీజు చెల్లించడం లేదని అన్నారు. నగరపాలక సంస్థ పరిధిలో సిల్ట్ తొలగింపు, దసరా, భవాని దీక్ష విరమణ, వివిధ ప్రకృతి వైపరీత్యాలు వరదలు సంభవించినప్పుడు వచ్చి పని చేస్తున్న శానిటేషన్ కార్మికులకు తగిన ఉపాధి పనులు చూపించాలని కోరారు. దీనిపై ఇన్‌చార్జి కమిషనర్ చంద్రశేఖర్ స్పందిస్తూ న్యాయమైన సమస్యలను, రోడ్డు ఆక్రమణల విషయాలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడం జరుగుతుందని హామీనిచ్చినట్లు సత్యబాబు పేర్కొన్నారు.

మూలపాడు సొసైటీలో భారీ కుంభకోణం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : మూలపాడు సొసైటీలో భారీ కుంభకోణం జరిగినట్లుగా రైతులు ఆరోపిస్తున్నారు. కోటిన్నరకు పైగా నిధులు గోల్‌మాల్ అయినట్లు సమాచారం. నిధులు గోల్ మాల్ జరిగినట్లుగా ప్రచారం జరుగుతున్నా... కేడీసీసీ బ్యాంక్ మేనేజర్, సూపర్వైజర్ మాత్రం ధ్రువీకరించడం లేదు. సొసైటీ రికార్డులు

అధికారులు తనిఖీ చేస్తున్నట్లు సమాచారం. సొసైటీ కార్యదర్శి మాధవరావు ఏప్రిల్ 30న పదవీ విరమణ చేశారు. గత పాలక చైర్మన్‌లు పదవిలో లేరు. కొత్త పాలక వర్గం ఏర్పాటు చేయకపోవడంతో, అవకతవకలన్నీ గత సెక్రటరీకి తెలిసి జరిగాయని ఆరోపణలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో సెక్రటరీ తాను మధుమేహ వ్యాధిగ్రస్తుడినని తను ఆస్పత్రిలో ఉన్న సమయంలో తనపై ఇలాంటి ప్రచారాలు చేస్తున్నారని సెక్రటరీ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేడీసీసీ బ్యాంక్ అధికారులు మాత్రం రికార్డులు పూర్తిగా తనిఖీ చేసిన తర్వాత వివరాలు వెల్లడిస్తామంటున్నారు. ఏది ఏమైనా అవకతవకలు కచ్చితంగా జరిగాయని, అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలని రైతులు కోరుతున్నారు.

టివి అమ్మకాల్లో సామ్‌సంగ్ రూ.10 వేల కోట్ల మైలురాయి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, 2024 క్యాలెండర్ సంవత్సరంలో తమ టెలివిజన్ వ్యాపారం 10 వేల కోట్ల రూపాయల అమ్మకాలను అధిగమించిందని సంస్థ ఇన్చార్జి కె.ప్రతాప్ ఒక ప్రకటనలో తెలిపారు. దీనితో టెలివిజన్ పరిశ్రమలో ఈ ముఖ్యమైన మైలురాయిని సాధించిన మొదటి బ్రాండ్‌గా సామ్‌సంగ్ అవతరించిందని తెలిపారు. ప్రీమియం టీవీల విస్తృతమైన పోర్ట్‌ఫోలియో, పెద్ద స్క్రీన్, ఎఐ శక్తివంతమైన టెలివిజన్‌లకు పెరుగుతున్న డిమాండ్ ద్వారా 2025లో రెండంకెల వృద్ధిని సాధించగలమని తెలిపారు.

ఎంఆర్ వ్యాక్సిన్ డ్రైవ్

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : మంప్స్ (గవద బిళ్ళలు), రుబెల్లా లాంటి వ్యాధులు పిల్లల్లో రాకుండా, వ్యాప్తి చెందకుండా ఇచ్చే ఎంఆర్ వ్యాక్సిన్ ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమం మే 26 నుండి 30 వరకు నిర్వహించనున్నట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కొండపల్లి వైద్యాధికారి డాక్టర్ ఆర్.పద్మావతి తెలిపారు. సాధారణంగా ఎంఆర్ వ్యాక్సిన్‌ను పిల్లలకు 9 -12 నెలల వయసులో మొదటి డోసు, 16 - 24 నెలల వయసులో రెండ డోసు ఇస్తుంటారని తెలిపారు. ఏవైనా అనారోగ్య సమస్యల వల్ల ఇతర కారణాల వల్ల ఈ వ్యాక్సిన్ వేయించకపోతే ఈ ప్రత్యేక డ్రైవ్‌లో పిల్లలందరికీ ఈ వ్యాక్సిన్‌ను తప్పక వేయించాలని ఎమ్మార్ రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని సూచించారు. కొండపల్లి ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాలైన కొండపల్లి గొల్లపూడి రాయనపాడు ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

జువ్వి చెరువులో మట్టి తవ్వకాలు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల పరిధిలోని పాతనాగులూరు గ్రామ పంచాయతీ పరిధిలోని జువ్వి చెరువును (మాలచెరువు) నిబంధనలు అతిక్రమించి మట్టి తవ్వకాలు కొనసాగుతున్నయి. పొలం మెరక చేసుకునేందుకు 3,100 క్యూబిక్ మీటర్ల మేర పూడిక తీసేందుకు అనుమతి తీసుకుని ఇటుక బట్టీలకు మట్టి తరలించే కార్యక్రమం మూడు రోజులుగా కొనసాగుతోంది.

మట్టి కోసమే చెరువులకు నీరు రానీయలేదు

ఈ వేసవిలో పశువులకు, జీవాలకు తాగునీరు పుష్కలంగా ఉండాలని స్థానిక ఎంఎల్‌ఎ వసంత వెంకట కృష్ణ ప్రసాదు ఎన్‌ఎస్‌పి అధికారులతో మాట్లాడి సకాలంలో సాగర్ జలాలను విడుదల చేయించారు. మండలంలోని సాగర్ జలాలతో చెరువులను నింపుకునే అవకాశం ఉన్న ప్రతి చెరువును నీటితో నింపుకుని పశువులకు తాగునీరు, రైతులకు సాగునీరు నిల్వ చేసుకున్నారు. కానీ పాతనాగులూరులో ముందుగా నిర్ణయించుకున్న ప్రకారమే ఇటుక బట్టీలకు మట్టి తవ్వకాలు చేపట్టేందుకు మూడు చెరువులలోనికి సాగర్ జలాలు రాకుండా అడ్డుకున్నారని కొందరు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పొలం మెరక చేసుకునేందుకని ఒక సర్వే నెంబర్ చూపించి, ఇప్పటికే ఎన్‌ఆర్‌ఇజిఎస్ పనులు చేసిన చెరువులో పూడిక తీసేందుకని చెప్పి ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ నుండి 3,100 క్యూబిక్ మీటర్ల మేరకు అనుమతి తీసుకున్నారు. కానీ జువ్వి చెరువు మట్టిని కొల్లగొడుతున్నారు. ఈ విషయమై ఏ అధికారీ వీరిని అడ్డుకునే ప్రయత్నం చేయలేదు.

బలహీనమైన చెరువు కట్ట

మట్టి తోలకాల కోసం మూడు రోజులుగా వందలాది ట్రాక్టర్లు నడిచేందుకు చెరువు కట్టతవ్వేశారు. దీంతో చెరువు కట్ట బలహీనంగా మారింది. గతంలో వరదలు వచ్చినప్పుడు అదే ప్రాంతంలో చెరువు తెగిపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దానిని పూడ్చేందుకు లక్షల రూపాయలు ప్రజాధనం వెచ్చించాల్సి వచ్చింది.

చెరువులో మట్టి తవ్వుతున్న దృశ్యం

ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న మట్టి తవ్వకాలు అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.